సీమవార్త

రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 | గురువారం 29 అక్టోబర్ 2026

పరిషత్‌లు క్లీన్ షిప్ చేస్తాం..!!

....6జడ్పీటీసీలు, అన్ని ఎంపీటీసీ స్థానాల్లో క్లీన్ స్వీప్ చేస్తాం

....ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

....రాప్తాడు నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

....ఆలయాల్లో పూజలు, ప్రజల్ని నేరుగా కలుసుకున్న ఎమ్మెల్యే సునీత

....అభివృద్ధి, సంక్షేమం రెండూ చూపించామన్న ఎమ్మెల్యే సునీత





మాట ఇచ్చాం..
డెవలప్మెంట్ డబుల్ చేశాను..!!

.....సీసీ రోడ్డు వేసి నిలబెట్టుకున్నాంలి::లిమంత్రి సవిత.

.....టీడీపీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించండి

.....ఐదేళ్లలో అభివృద్ధి చేయలేకపోయిన వైసీపీ.. ఓటమి భయంతో అసత్య ప్రచారాలు.

....అభివృద్ధిని చూసి వైసీపీకి బైబై చెప్పి టీడీపీలోకి వస్తున్నారు

.....1 వార్డు ఇస్లాపురం గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత ..








"పల్లె" అసెంబ్లీ లో "గేమ్ చేంజర్"..!!

.....పుట్టపర్తిలో పరిశ్రమల రాకతో అభివృద్ధి గేమ్ చేంజర్ గా మారుతుంది.

....స్థానిక సంస్థలలో టిడిపి అభ్యర్థులను అఖండ మోజార్టీతో గెలిపించండి.

....మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి.



ఓబుళదేవరచెరువు (అక్టోబర్29)సీమవార్త:

శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మరిన్ని పరిశ్రమలు రాకతో రాష్ట్రంలోనే అభివృద్ధి గేమ్ చేంజర్ గా మారుతుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో ప్రజలకు మరింత సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు క్షేత్ర స్థాయిలో సమిష్టి కృషితో పనిచేసి తమ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని వెంకట సాయి ఐటిఐ కళాశాలలో బుధవారం పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.స్థానిక సంస్థల ఎన్నికల బరిలో ఉన్న జడ్పీటీసీ, ఎంపిటిసి అభ్యర్థులను మాజీమంత్రి పల్లె సమావేశ వేదికపై పార్టీ శ్రేణులకు పరిచయం చేశారు.ఈ సందర్భంగా మాజీమంత్రి పల్లె మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి, న్యాయవాది శెట్టివారి రాజశేఖర్,జడ్పిటిసి అభ్యర్థి సిరివెళ్ల ప్రసాద్,జడ్పీ మాజీ సభ్యులు ఓడిసి-1 ఎంపిటిసి అభ్యర్థి పిట్టా ఓబుళ రెడ్డి,టిడిపి కన్వీనర్ జయచంద్ర, మైనారిటీ రాష్ట్ర నాయకులు జౌళి అల్లాబకాష్,లక్ష్మిపతి నాయుడు,ఇండ్లూరి మహేష్ నాయుడు, కిరణ్,ఎద్దుల ప్రమోద్ రెడ్డి, సాకివేళ శ్రీనివాసులు,పొగాకు షఫి,జాకీర్ అహమ్మద్, బడిశం రామాంజి, సింగిల్విండో అధ్యక్షులు తుమ్మల మహాబూబ్ బాష, జి.వి.ఆదినారాయణ, బోర్వెల్ రమణ, చౌటకిష్టప్ప, బ్రహ్మనంద రెడ్డి,రెడ్డెప్ప రెడ్డి,ఎద్దుల నారాయణ రెడ్డి,ఎద్దుల శివారెడ్డి, పీట్ల నాగరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు కంచి సురేష్,నిజాం, బుద్దల ప్రవీణారెడ్డి, మస్తానమ్మ,డీలరు ఆరిఫ్ ఖాన్,సౌదీ నాగరాజు,జౌళి బాబా తదితరులు పాల్గొన్నారు.

లెజెండ్‌కు గ్రాండ్ వెల్ కం..!!

.....పుట్టపర్తి విమానాశ్రయంలో బాలకృష్ణకు ఘన స్వాగతం

.....హిందూపురం ప్రచారానికి విచ్చేసిన ఎమ్మెల్యే

.....అభిమానుల కేరింతల మధ్య కాన్వాయ్‌కు స్వాగతం

పుట్టపర్తి, అక్టోబర్ 28 (సీమవార్త బ్యూరో) :

హిందూపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పుట్టపర్తి విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. హైదరాబాద్ నుంచి నేరుగా పుట్టపర్తి శ్రీ సత్యసాయి విమానాశ్రయానికి సాయంత్రం 4.30 గంటలకు ఆయన చేరుకున్నారు. విమానాశ్రయంలో తెలుగుదేశం నాయకులు, అభిమానులు పూలమాలలు, బొకేలతో ఘనంగా సత్కరించారు. హిందూపురం నియోజకవర్గ నాయకులు కూడా ఆయనకు స్వాగతం పలికారు. విమానాశ్రయ గేటు బయట అభిమానులు ఆయన కాన్వాయ్‌కి అడ్డంగా వెళ్లి సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా తెలుగు యువత నాయకుడు జయప్రకాష్, రాయల బద్రీనాథ్ చౌదరి, హరినాథ్ చౌదరి, విజయ్, వడ్డెర కార్పొరేషన్ చైర్‌పర్సన్ శ్రీదేవి, డైరెక్టర్లు బేకరీ గంగాధర్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, మాజీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట్ల అంజనప్ప, మండల కన్వీనర్ రంగారెడ్డి, జెడ్పీటీసీ నాగరాజ్ యాదవ్, లక్ష్మీనారాయణ యాదవ్, తిప్పారెడ్డి, గౌరీ శంకర్, నందీశప్ప, మాజీ ఎంపీపీ దేనికొత్తపల్లి అంజన్నప్ప, టీసీ వేణుగోపాల్, మల్లి రెడ్డి, లక్ష్మీదేవమ్మ, గాడ్రాళ్లపల్లి లక్ష్మీదేవి తదితరులు ఉన్నారు. బాలకృష్ణ రాక సందర్భంగా పుట్టపర్తి విమానాశ్రయంలో డీఎస్పీ మాణిక్యం రావు, పట్టణ సీఐ యువరాజ్ ఆధ్వర్యంలో గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు.





నియోజకవర్గం అగళి మండలంలో ఉత్సాహంగా కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

హాజరైన ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి





మడకశిర అక్టోబర్ 28 సీమ వార్త నియోజకవర్గం పరిధిలోని, అగళి మండలం లో బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా అగళి మండలంలో కూటమి నాయకులు భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి , మడకశిర శాసనసభ్యులు ఎంఎస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని జోరుగా ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా అగళి మండల కూటమి జెడ్పీటీసి అభ్యర్థిని ప్రమీలమ్మ నరసింహార్తి, ఎంపీటీసి అభ్యర్థులను అత్యధిక మెజారిటీలతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే నా ధ్యేయం. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం మీ వెంటే ఉంటాను. ఈ స్థానిక ఎన్నికల్లో మన కూటమి బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి, మన గ్రామాల అభివృద్ధికి బాటలు వేయండి. ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి మన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరుతున్నాను. ప్రచారంలో భాగంగా పర్యటించిన గ్రామాలు పంచాయతీలు:హళ్లికేరా, ఇనగలూరు, మధుడి, కోమరేపల్లి, ఆలుడి, నరసంభూది, బ్యాదిగేర, హెచ్.డి.హళ్లి, ఇరిగేపల్లి, అగళి, ఆర్.జి. హళ్లి, కోడిపల్లి, రమనపల్లి.పాల్గొన్న ముఖ్యులు: ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు తిప్పేస్వామి సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, కార్యదర్శులు, క్లస్టర్లు, కో-క్లస్టర్లు, పార్టీ కార్యకర్తలు మరియు కూటమి కుటుంబ సభ్యులు అత్యధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

టపాసుల దుకాణదారులతో ఎమ్మార్వో, ఎస్సై సమావేశం



టి. సుండుపల్లి, అక్టోబర్ 28 సీమ వార్త మండల పరిధిలోని సంత ఆవరణంలో టపాసుల విక్రయాల కోసం దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్న దుకాణదారులతో తహసీల్దార్ వేణుగోపాల్, ఎస్సై అమర్నాథరెడ్డి, ఏఈ రమేష్ బాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టపాసుల విక్రయాల సమయంలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించి దుకాణాల వద్ద అగ్నిప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, విద్యుత్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రచార కార్యక్రమంలో దూసుకుని వెళుతున్న హరే సముద్రం కూటమి ఎంపీటీసీ అభ్యర్థి



మడకశిర అక్టోబర్ 28 సీమ వార్త మండల పరిధిలోని హరే సముద్రం ఎంపీటీసీ అభ్యర్థి అనితమ్మ కరియన్న ప్రచార కార్యక్రమంలో ముందుకు దూసుకుని వెళ్తున్నారు. టిడిపి అభ్యర్థిగా కరియన్న సతీమణి పోటీ చేస్తున్నపోటీ చేస్తున్న సందర్భంగా బుధవారం ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో పార్టీ విజయానికి కృషి చేస్తున్నారు. ఎంపీటీసీ అభ్యర్థిని తప్పకుండా గెలిపించుకుంటామని ని సందర్భంగా వారు తెలియజేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని దానిలోని భాగంగానే ఈసారి హరే సముద్రం టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి అనితమ్మ కరియన్నను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు తెలియజేస్తున్నారు.

ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్పిటిసి ,ఎంపీటీసీ అభ్యర్థులు.



మడకశిర అక్టోబర్ 28 సీమ వార్త మండల పరిధిలోని చందకచర్ల ఆంజనేయస్వామి దేవస్థానం నందు బుధవారం జెడ్పిటిసి ఎంపిటిసి అభ్యర్థులు కురుబ చిరంజీవి వెంకటేశులు పూజ నిర్వహించి ప్రచార కార్యక్రమం ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఈరలకప్ప , స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైసి గోవర్ధన్ రెడ్డి , రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి రామిరెడ్డి , పంచాయతీరాజ్ రాష్ట్ర కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి , జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి , సీనియర్ నాయకులు నరసింహారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టిడిపి పార్టీ నుండి దేవలా నాయక్ మాజీ ఎంపీపీ బజ్జప్ప వీరితోపాటు 25 కుటుంబాలు పార్టీలో చేరడం జరిగింది. పంచాయతీ అధ్యక్షులు హరి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు తిమ్మారెడ్డి మండల రైతు సంఘం అధ్యక్షులు దివాకర్ సీనియర్ నాయకులు మల్లేశప్ప , నారాయణస్వామి, నాగరాజు,గిరి, ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

చిట్నడుకు గ్రామంలో వైకాపా ఎంపీటీసీ అభ్యర్థి విస్తృత పర్యటన



అమరాపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త మండలంలోనిచిట్నడుకు, హలుకూరు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ ఎంపీటీసీఅభ్యర్థి-2 రాజేష్ ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. అమరాపురం జడ్పీటీసీ అభ్యర్థి హలుకూరు కాంతరాజు, హలుకూరు--2 ఎంపీటీసీ అభ్యర్థి రాజేష్ తో కలిసి గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అభ్యర్థులు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడిచినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కనీసం మౌలిక వసతులు కూడా గ్రామాల్లో కల్పించలేదని వారు ప్రజలకు వివరించారు. గత వైకాపా ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. వైకాపా అభ్యర్థులను గెలిపించడానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. గ్రామ ప్రజలతో మమేకమవుతూ, వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక నాయకులు ఉత్సాహంగా పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు.గ్రామంలో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు మాజీ డీలర్ శివ,మను, నాగరాజు, తిప్పేస్వామి లతోపాటు కార్యకర్తలు సమన్వయంతో పాల్గొని ప్రజలను కలుసుకున్నారు.

మడకశిరలో కాంగ్రెస్ పార్టీ ముమ్మర ప్రచారం:

రంగంలోకి సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరారెడ్డి



మడకశిర అక్టోబర్ 28 పట్టణంలోని స్థానిక సంస్థల మున్సిపాలిటీ ఎన్నికల సమరం వేడెక్కింది. స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే లక్ష్యంతో ఆ పార్టీ శ్రేణులు ప్రచారాన్ని తీవ్రతరం చేశాయి. ఈ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి వాల్మీకి సూరంగల్ నాగరాజు, అలాగే 3వ వార్డు, 14వ వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల విజయాన్ని ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సి డబ్ల్యూ సి సభ్యులు, మాజీ మంత్రి డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి నేరుగా ప్రచార బరిలోకి దిగారు. బుధవారం పట్టణంలోని ఎస్సీ కాలనీలో రఘువీరారెడ్డి ఇంటింటి ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించారు. కాలనీలోని ప్రతి ఇంటికీ వెళుతూ స్థానిక ప్రజలను, ఓటర్లను నేరుగా పలకరించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. ?ప్రచారం సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ, మడకశిర పట్టణ సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వాల్మీకి సూరంగల్ నాగరాజుతో పాటు 3, 14 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులకు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎస్సీ కాలనీవాసులు ఆయనకు ఘన స్వాగతం పలికి తమ మద్దతు తెలిపారు.?ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్, కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి సొరంగల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ స్థానిక సీనియర్ నాయకులు, వార్డుల అభ్యర్థులు, భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దూసుకొని వెళుతున్న ఎంపీటీసీ కూటమే అభ్యర్థి



మడకశిర అక్టోబర్ 28 సీమ వార్త నియోజకవర్గ పరిధిలోని రొల్ల మండలం మల్లిన మడుగు ఎంపీటీసీ అభ్యర్థి శ్రీరంగప్ప రోజురోజుకు ప్రచార కార్యక్రమంలో ముందుకు దూసుకుని వెళుతున్నారు. బుధవారం మండల పరిధిలోని మల్లీనా మడుగు గ్రామంలో విస్తృతంగా ప్రచార కార్యక్రమం ఎంపిటిసి అభ్యర్థి శ్రీరంగప్ప చేపట్టారు. అదేవిధంగా జడ్పిటిసి అభ్యర్థి శ్రావణి కార్యక్రమంలో పాల్గొని తమకు మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో అన్ని రంగాల్లో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి జరిగిందని దానిలోని భాగంగానే మరింత అభివృద్ధి జరగాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజన్న, బండి రమేష్, ఈఎం నాగరాజు, కాంతరాజు, రంగనాథ్, శ్రీనివాస్, టిడిపి నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీరువా గుర్తుకు ఓటేయాలని జడ్పిటిసి అభ్యర్థి కొత్తపల్లి మహేంద్ర ఇంటింటి ప్రచారం

కురువల్లి, కొళగనహళ్లి, మైలాపురం, జోరుగా ఎన్నికల ప్రచారం.. అభ్యర్థి వెంట భారీగా తరలివస్తున్న అభిమానులు



బొమ్మనహాళ్, అక్టోబర్ 28 (సీమవార్త): బొమ్మనహాళ్ మండలంలో జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థి కొత్తపల్లి మహేంద్ర ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బుధవారం సాయంత్రం మండలంలోని కురువల్లి, కొళగనహళ్లి, మైలాపురం గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిశారు. తనకు కేటాయించిన బీరువా గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లతో మాట్లాడిన మహేంద్ర తనకు ఒక అవకాశం కల్పించాలని కోరారు. జడ్పీటీసీగా తనను గెలిపిస్తే ప్రజల మద్దతుతో ముందుకు సాగుతానని, బీరువా గుర్తును గుర్తుంచుకుని ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.మహేంద్ర ప్రచారానికి అభిమానులు, అనుచరులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఆయన వెంట గ్రామాల్లో పర్యటిస్తూ ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. దీంతో కురువల్లి, కొళగనహళ్లి, మైలాపురం గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది.ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో అభ్యర్థులు ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నారు. ఇందులో భాగంగా కొత్తపల్లి మహేంద్ర గ్రామాల్లో ఓటర్లను నేరుగా కలుస్తూ తనకు మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు.

వైకాపా చైర్మన్ కౌన్సిలర్ అభ్యర్థులు ఇంటింటా ప్రచారం



మడకశిర అక్టోబర్ 28 సీమ వార్త పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి అయినటువంటి ఓం కుమార్ కి అలాగే కౌన్సిలర్ అభ్యర్థి అయినటువంటి 16వ వార్డ్ అభ్యర్థి అయినటువంటి మలిగల నల్లి రాజ్, 13వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి అయినటువంటి జి వెంకటేశులు, 12వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి అయినటువంటి అరుణమ్మ నల్లమల్లయ్య 8 వార్డ్ అభ్యర్థి అయినటువంటి శాంతి శ్రీనివాసులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల డిగ్రీ పరీక్షల నోటిఫికేషన్ విడుదల



గుంతకల్ అక్టోబర్ 28 సీమా వార్త గుంతకల్ స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల(అటానమస్)2026బి 2027 విద్యా సంవత్సరానికి సంబంధించి మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షల నోటిఫికేషన్ మరియు షెడ్యూల్(కాల పట్టిక) ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు బుధవారం కళాశాలలో విడుదల చేశారు. నవంబర్ 17 తేదీ లోపు కళాశాల కార్యాలయంలో పరీక్ష ఫీజు చెల్లించవచ్చునని పేర్కొన్నారు. బీఏ, బీకాం, జనరల్ విద్యార్థులు వెయ్యి రూపాయలు, మిగిలిన గ్రూపులకు సంబంధించి మూడవ సెమిస్టర్ రాసే విద్యార్థులు 1150 రూపాయలు, ఐదవ సెమిస్టర్ రాసే విద్యార్థులు 1300 రూపాయలు,పరీక్ష రుసుము చెల్లించవలసి ఉంటుందన్నారు. నిర్ణీత గడువు దాటిన తర్వాత నవంబర్ 25 వరకు అపరాధ రుసుముతో ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. నవంబర్ 28 నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. పరీక్షలు రాయదలచిన విద్యార్థులు అందరూ ఎలాంటి అపరాధ రుసుము లేకుండా నిర్ణీత గడువులోగా పరీక్ష ఫీజు చెల్లించవలెనని ఆయన కోరారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో పరీక్షల రుసుము చెల్లించి పరీక్షలకు హాజరుకావాలని ఆయన కోరారు. పరీక్షల ప్రారంభం కావడానికి మూడు రోజులు ముందు నుండి కళాశాల కార్యాలయంలో హాల్ టికెట్లు పొందవచ్చునని ఆయన తెలిపారు. విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి కోసం కళాశాల పరీక్షల విభాగాన్ని సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆర్ సురేష్ బాబు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి ఇంటింటి ప్రచారం

కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ మద్దతు కోరిన పి. సోమనాథ్ గౌడ్





బొమ్మనహాళ్ మండలం, అక్టోబర్ 28 (సీమవార్త): బొమ్మనహాళ్ మండలంలోని గోవిందవాడ గ్రామంలో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి పి. సోమనాథ్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ, తనకు మద్దతు తెలిపి ఎంపీటీసీ అభ్యర్థిగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అమ్మఒడి పథకం, గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ సదుపాయాలు, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం సాగించారు. తాను ఎల్లప్పుడూ గ్రామంలోనే అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుని, వారికి మంచి సేవలు అందిస్తానని సోమనాథ్ గౌడ్ హామీ ఇచ్చారు. ప్రజలు తనకు అవకాశం కల్పించి ఆదరించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో సోమనాథ్ గౌడ్‌తో పాటు వేమన్న, సొంటి వన్నూరు స్వామి, సుంకన్న, వన్నూరు స్వామి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైసీపీని వీడి టిడిపిలో భారీగా చేరికలు



మడకశిర అక్టోబర్ 28 సీమ వార్త నియోజకవర్గం దొడ్డేరి పంచాయతీలో బుధవారం వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా టిడిపిలో చేరారు. ఉమాకాంత్ కుటుంబ సభ్యులు, బసవరాజు నరసింహమూర్తి తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వారు వైకాపాను వీడి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని దానిలోని భాగంగానే తాము వైకాపాలు వీడి టిడిపిలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వీఎం పాండురంగప్ప, కన్వీనర్ ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, క్లస్టర్ కో కన్వీనర్ మారుతి, ఏపీఐఏసీ డైరెక్టర్ రామకృష్ణ, తదితరుల ఆధ్వర్యంలో వారు టిడిపిలో చేరారు.

జోరుగా సాగుతున్న ఫ్యాన్ ప్రచారం





సోమందేపల్లి అక్టోబర్ 28 సీమ వార్త మండల పరిధిలోని నల్లగొండ రాయనపల్లి, గీతా నగర్ లలో బుధవారం ఫ్యాన్ ప్రచారం జోరుగా సాగుతోంది. జడ్పీటీసీ అభ్యర్థి రామక్క, ఎంపీపీ అభ్యర్థి గోవిందమ్మ గారి శ్రీనివాసులు, 3 వార్డు ఎంపిటిసి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి ఇంటింటికి వెళ్లి తమ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తు కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఓటర్లకు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్



మడకశిర అక్టోబర్ 28 సీమ వార్త నియోజకవర్గం హూలి కుంట పంచాయతీలో బుధవారం బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వి ఎం పాండురంగప్ప ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న శంకరప్ప తరపున ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వీఎం పాండురంగప్ప మాట్లాడుతూ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో డీలర్ నారాయణప్ప, టిడిపి నాయకుడు నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న ఫ్యాన్ ప్రచారం



సోమందేపల్లి అక్టోబర్ 28 సీమ వార్త మండల పరిధిలోని నల్లగొండ రాయనపల్లి, గీతా నగర్ లలో బుధవారం ఫ్యాన్ ప్రచారం జోరుగా సాగుతోంది. జడ్పీటీసీ అభ్యర్థి రామక్క, ఎంపీపీ అభ్యర్థి గోవిందమ్మ గారి శ్రీనివాసులు, 3 వార్డు ఎంపిటిసి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి ఇంటింటికి వెళ్లి తమ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తు కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఓటర్లకు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులు విస్తృత ప్రచారం.

:-జడ్పీటీసీ అభ్యర్థి యశోద కేశవయ్య.

:-ఎంపీటీసీ అభ్యర్థి లక్ష్మీదేవి రవీంద్ర రెడ్డి.



పెనుకొండ అక్టోబర్ 28 సీమవార్త. మండలంలోని మునిమడుగు లో జడ్పీటీసీ అభ్యర్థి యశోద కేశవయ్య, ఎంపీటీసీ అభ్యర్థి లక్ష్మీదేవిరవీంద్రరెడ్డి లు బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి విస్తృత ప్రచారం చేశారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తు కు ఓటు వేయాలని అభ్యర్థించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు బాబు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తెలుపుతూ ముందు కు నడిచారు.సూపర్ సిక్స్ సంక్షేమమే ప్రస్తావనగా ఇంటింటా ప్రచారం చేశారు.తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ,స్త్రీ శక్తి పథకం, పించన్ అందుతుందా అని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. మంత్రి సవితమ్మ సహకారంతో జడ్పీటీసీ నిధులతో మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపిస్తానన్నారు.జడ్పీటీసీ నిధులతో మండలంలో నా నిధులతో అభివృద్ధి చేస్తానన్నారు. మంత్రి అండదండలతో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు భాస్కరరెడ్డి, చిన వెంకటరాముడు, లక్ష్మి నారాయణరెడ్డి,వాసుదేవ రెడ్డి, వడ్డీ శ్రీనివాసులు,శంకర, రమేష్, రాము,వెంకటరాముడు, నాగభూషణ తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

జడ్పిటిసి స్వతంత్ర అభ్యర్థి సాతర్ల మంజునాథ్ కు గ్యాస్ పొయ్యి గుర్తు కేటాయింపు



(అక్టోబర్28)సీమవార్త సాయంకాల ఓడి చెరువు మండలం జడ్పిటిసి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన సాతర్ల మంజునాథ్ కు గ్యాస్ పొయ్యి గుర్తు కేటాయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బడుగు,బలహీన వర్గాల సామాజిక న్యాయం కోసం జెడ్పిటిసి ఎన్నికల బరిలోకి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ లో నిలిచానన్నారు.ఈ ఎన్నికల్లో ఓటింగ్ కోసం ఎన్నికల కమిషన్ గ్యాస్ పొయ్యి గుర్తు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు .ప్రజలకు సమన్యాయం చేసేందుకు, చట్టాలపై అవగాహన పెంచేందుకు సకాలంలో ప్రభుత్వ పథకాలు అందేలా చూసే బాధ్యత ఓ ప్రజా ప్రతినిధికి ఉంటుందన్నారు. అలాగే ప్రజా సేవ చేసేందుకు మొట్టమొదటిసారి ఎన్నికల్లో ప్రత్యక్షంగా బరిలో ఉన్నట్లు తెలిపారు.ప్రజలు కూడా వారికి మంచి చేసే విద్యావంతులను, మేధావుల్ని ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.ఓటర్లు ఈ విషయాన్ని గుర్తించి గ్యాస్ పొయ్యి కు ఓటు వేసి తన గెలుపుకు సహకరించాలని కోరారు.

పెద్దగువ్వలపల్లిలో కూటమి జనప్రవాహం ఎంపీపీ అభ్యర్థి కె.మంజునాథ్‌కు మద్దతుగా భారీ ప్రచారం





రొద్దం, అక్టోబర్ 28 (సీమవార్త): శ్రీ సత్యసాయి జిల్లా రొద్దం మండలంలో కూటమి ప్రచారం జోరందుకుంది. రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేత శాఖ మంత్రి శ్రీమతి సవితమ్మ ఆదేశాల మేరకు మండలంలోని పెద్దగువ్వలపల్లిలో మంగళవారం కూటమి ప్రచారం జనప్రవాహంగా మారింది. ఇంటింటా ప్రచార హోరుతో నాయకులు, కార్యకర్తలు జోరుగా పాల్గొన్నారు.ఎంపీపీ అభ్యర్థి కె.మంజునాథ్‌కు మద్దతుగా టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు ఐక్యంగా కదిలి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అభ్యర్థి కె.మంజునాథ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, భవిష్యత్తులో తాను చేయబోయే అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు నీరుగంటి వీరాంజనేయులు, వాల్మీకి చంద్ర, అక్బర్, స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎన్పి కుంటలో జోరుగా సాగుతున్న ఫ్యాన్ ప్రచారం.....

వైకాపా ఎంపీటీసీ అభ్యర్థులు అనూష, భాస్కర్ .....



నంబులపూలకుంట:అక్టోబర్ 28 (సీమవార్త): ఎన్పి కుంట మండల కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ ఎంపీటీసీ అభ్యర్థి-1,2 అనూష, తుమ్మలూరి భాస్కర్ ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. వైకాపా సీనియర్ నాయకుడు తోపిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి తో కలిసి గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అభ్యర్థులు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడిచినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కనీసం మౌలిక వసతులు కూడా గ్రామాల్లో కల్పించలేదని వారు ప్రజలకు వివరించారు. గత వైకాపా ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. వైకాపా అభ్యర్థులను గెలిపించడానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. గ్రామ ప్రజలతో మమేకమవుతూ, వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక నాయకులు ఉత్సాహంగా పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు.గ్రామంలో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీటీసీ షామీర్ భాష, ఈశ్వర్ రెడ్డి, శివారెడ్డి, అంజన్ రెడ్డి,లతోపాటు కార్యకర్తలు సమన్వయంతో పాల్గొని ప్రజలను కలుసుకున్నారు.

బడవాండ్లపల్లిలో తెలుగుదేశం నాయకులు జోరుగా ప్రచారం

.....అభివృద్ధి కావాలంటే సైకిల్ గుర్తుకు ఓటేయండి అంటూ ప్రచారం



నల్ల మాడ అక్టోబర్ 28 సీమ వార్త. నల్లమాడ మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీలను గెలిపించాలని మండల ప్రజలను తెలుగుదేశం నాయకులు అభ్యర్థించారు. సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు మెచ్చే అమరావతి నిర్మాణం దగ్గర నుంచి రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు, పోలవరం, ప్రాజెక్టుల నిర్మాణం, విద్యార్థులకు తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, ఉచిత గ్యాస్, ప్రతి ఇంటికి తాగినీటి కొళాయి, తదితర ఎన్నో పథకాలు రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరుగుతున్నాయని, పుట్టపర్తి నియోజకవర్గ ఎంతో అభివృద్ధి చెందినది ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారు, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారి కృషితో అభివృద్ధి చేసిన సంగతి అందరికీ తెలిసిందే అలాగే ఎంపీటీసీ జడ్పీటీసీల గెలుపునకు మండల వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు కష్టపడి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి జడ్పిటిసి ఎంపీటీసీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, బాబావలి, మైలే రామచంద్ర, అబ్బాస్ ఖాన్ ,పుట్ల రవీంద్ర, అరవింద్ బాబు, ఎస్ డి రాజు,పల్లపు శ్రీరాములు, శివారెడ్డి, రామప్ప, పల్లపు ప్రతాప్, నారాయణరెడ్డి, గంగులప్ప, రహంతుల్లా, బాలిరెడ్డి, ప్రకాష్, సురేందర్ రెడ్డి, నాగేంద్ర, అగ్గి రాముడు, ఫీల్డ్ అసిస్టెంట్లు, డీలర్లు, అని మేటర్లు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు,

తంగేడుకుంట ఎంపీటీసీ వైసిపి అభ్యర్థి ప్రచార హోరు



ఓబులదేవరచెరువు (అక్టోబర్28)సీమవార్త: ఓడి చెరువు మండలం తంగేడుకుంట ఎంపీటీసీ అభ్యర్థి శైలజ.... లింగాలపల్లి,బలిజపల్లి, తంగేడుకుంట తదితర గ్రామాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రచార హోరెత్తించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారతి సిమెంట్ రఫీ,శెట్టి వారి రమేష్,అస్లాంభాష, తంగేడుకుంట మధుతో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ప్రస్తుత టిడిపి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలంటూ ప్రజలకు మోసం చేసిందన్నారు. భవిష్యత్తులో ప్రజలకు సంక్షేమం పథకాలు సక్రమంగా అందాలన్నా మరోసారి జగనన్న పాలన రావాలన్నారు. ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేసిన ఎంపిటిసి,జడ్పిటిసి అభ్యర్థులను చిత్తుగా ఓడాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగన్మోహన్ రెడ్డిని బలపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో వందలాదిమంది వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థుల ముమ్మర ప్రచారం....



గాండ్లపెంట అక్టోబర్ 28 సీమవార్త... ...మండల పరిధిలోని కటారుపల్లి, కురుమామిడి గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులు అంజనమ్మ, చెన్నకేశ్వరమ్మ బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు అంజనమ్మ, చెన్నకేశ్వరమ్మ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. తాగునీటి సమస్య పరిష్కారం, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు రానున్న ఎంపీటీసీ ఎన్నికల్లో తమ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అంజనమ్మ, చెన్నకేశ్వరమ్మ లను గెలిపించాలని ఓటర్లను కోరారు. మన గ్రామాల అభివృద్ధికి తమకు ఒకసారి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా కన్వీనర్ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ చిన్న వెంకటరమణ నాయక్, మాజీ సర్పంచులు సిఎన్ఎ సుధాకర్, సుధాకర్ నాయక్, లోకేష్, మల్లికార్జున నాయుడు, వెంకటాద్రి నాయుడు, ఆదిమూర్తి, చలపతి నాయుడు, చిన్నోడు , కృష్ణ నాయక్, రాజుగోపాల్, రామకృష్ణతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

12వ వార్డులో ఇంటింటి ప్రచారం.. లక్ష్మీదేవికి మద్దతుగా టీడీపీ శ్రేణులు.. మరోసారి సేవా అవకాశం ఇవ్వండని అభ్యర్థన



తాడిపత్రి, అక్టోబర్ 28 సీమవార్త: తాడిపత్రి పట్టణం 12వ వార్డులో టీడీపీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. టీడీపీ సీనియర్ నాయకుడు అంగడి సూర్యమని, కౌన్సిలర్ అభ్యర్థి మంగపట్నం లక్ష్మీదేవి, ఆమె భర్త మంగపట్నం లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో వార్డులో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి లక్ష్మీదేవి మాట్లాడుతూ మాజీ కౌన్సిలర్ గా ఉన్న సమయంలో వార్డులో తాగునీరు, డ్రైనేజీ వంటి చిన్న సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించానని, మరోసారి తనకు సేవ చేసే అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. అంగడి సూర్యమని మాట్లాడుతూ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో ఎన్నో సమస్యలు పరిష్కారమయ్యాయని, అభివృద్ధి జేసీ నాయకత్వంలోనే సాధ్యమని తెలిపారు. కౌన్సిలర్ అభ్యర్థి లక్ష్మీదేవికి, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి రేష్మా పర్వీన్ కు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

అమడగూరు గ్రామపంచాయతీలో ప్రచారం ముమ్మరం చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు



అమడగూరు (సీమ వార్త) అక్టోబర్ 28 అమడగురూ గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్ కాన్వాస్ ను ముమ్మరం చేసి భారీ జనసాంద్రతతో చౌడేశ్వరి గుడి దగ్గర నుంచి ఊరి మొత్తం ప్రచారం చేస్తూ వైయస్సార్సీపి అధికారంలో ఉన్నప్పుడు చేసినటువంటి మంచి పనులను ప్రజలకు చేరవేస్తూ దాని పైన ప్రజలకు అవగాహన కల్పిస్తూ చేసినటువంటి మంచి చెడులను దృష్టిలో ఉంచుకొని ఓటు వేయాల్సిందిగా ప్రజలను వైఎస్ఆర్సిపి నాయకులు కోరారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఎక్స్ జెడ్పిటిసి పుట్టా పురుషోత్తం రెడ్డి గారు మాజీ మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి గ్రామ హరి రెడ్డి ఎంపీటీసీ అభ్యర్థి నరసింహులు అంగడి బాబు సోహెల్ టౌన్ కన్వీనర్ సుధాకర్ నవీన్ ఉపసర్పంచ్ సులేమాన్ బావాజీ , యూత్ లీడర్ ఎస్ పాల్ గోపి ఆది చంద్ర చలపతి శ్రీకాంత్ మనీ ప్రతాప్ రాజు తదితరులు పాల్గొన్నారు

ప్రచారాన్ని జోరుగా నిర్వహించిన టిడిపి ఎంపిటిసి-1అభ్యర్థి ప్రభావతి శ్రీనివాస్



అమరాపురం అక్టోబర్ 28 సీమవార్త అమరాపురం మండల పరిధిలోని హలుకూరు తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ-1అభ్యర్థిని ప్రభావతి శ్రీనివాస్ బుధవారం ఎన్నికల ప్రచారాన్ని హలుకూరు, కాచి కుంట గ్రామాల్లో నిర్వహించారు. ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఓటర్లను అభ్యర్థించారు. తనకు కూటమి జడ్పిటిసి అభ్యర్థి శివరుద్రప్పకు తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని ఆమె కోరారు.ప్రచార కార్యక్రమంలో కూటమి ప్రభుత్వంలో గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రతి ఇంటికి వస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గత వైకాపా ప్రభుత్వంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి అభివృద్ధి చేయడంలో విఫలమైనట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ప్రకాష్, టిడిపి నాయకులు టైల్స్ నాగభూషణ్, వివేక్, మండల తెలుగు యువత అధ్యక్షుడు నాగరాజు, మాజీ డీలర్ రామన్న, చెరువు సంఘం అధ్యక్షుడు శివరామప్ప, జయరామప్ప, రఘు, డీలర్ హిమంత రాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే ప్రస్తావనగా ఇంటింటా ప్రచారం.

:-4వ వార్డు అభ్యర్థి హరికుమార్.





పెనుకొండ అక్టోబర్ 28 సీమవార్త.ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ప్రధాన లక్ష్యం గా చేసుకుంటూ 4వవార్డు అభ్యర్థి హరికుమార్ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు.వార్డులో నేరుగా ఓటర్లను కలుస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థి స్తున్నారు.గత వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశ పెట్టిన తల్లికి వందనం, దీపం పథకం, స్త్రీశక్తి,అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా ఫించన్లు, అన్నాక్యాంటిన్ లు వంటి సంక్షేమ పథకాలు ఓటర్లకు గుర్తుచేస్తు ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు,వార్డు ను అభివృద్ధి బాటలోకి తీసుకు వస్తానని ఓట ర్లకు వివరించారు.డ్రైనేజీలు,కాలువ సమస్య లు, వీధి దీపాలు వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానన్నారు.పారిశుద్ధ్య నిర్వహనకు ప్రత్యేక శ్రద్ధ వహి స్తానన్నారు.వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను గుర్తించి వాటి పరిష్కార దిశగా అడుగులు వేస్తానని తెలియజేశారు.ప్రజలతో మమేకమై ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. వార్డులో ఓటర్లను కలుస్తూ తమ అభ్యర్థిత్వాన్ని వివరిస్తూ ముందుకు కదులు తున్నారు.వార్డు లో సమస్య లు వింటూ తమకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

తిప్పేపల్లి ఎంపీటీసీ అభ్యర్థి జిలా జర్ల శ్రీనివాస రెడ్డి



ఓబులదేవరచెరువు, (అక్టోబర్28)సీమవార్త:ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తిప్పేపల్లి ఎంపీటీసీ అభ్యర్థి జిలా జర్ల శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని ఉంట్లవారిపల్లి, జెరికుంటపల్లి, తిప్పేపల్లి తదితర గ్రామాల్లో ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు గ్రామాల్లో అభివృద్ధి పనులు ముందుకు సాగాలంటే తెలుగుదేశం పార్టీకి ప్రజల మద్దతు అవసరమన్నారు. గ్రామాల సమస్యలను పరిష్కరించేందుకు, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.తెలుగుదేశం పార్టీ తరపున తిప్పేపల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చానని,తనను ఆదరించి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొని అభ్యర్థికి మద్దతుగా ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిశారు. గ్రామాల్లో ప్రజలను నేరుగా కలిసి మద్దతు కోరుతూ ప్రచారాన్ని కొనసాగించారు.ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సాహతిశభరీష్ గాజుగ్లాసు గుర్తు కు ఓటు వేయండి.



పెనుకొండ అక్టోబర్ 28 సీమవార్త. స్థానిక సంస్థలలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో 13 వ వార్డులో జనసేన తరుపున పోటీ చేస్తున్న సాహతిశభరీష్ గాజు గ్లాసు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్ల ను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే వార్డు ను అభివృద్ధి బాటలోకి తీసుకోస్తానన్నారు. పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని ఓటర్లకు తెలిపారు. మంత్రి సవిత సహకారం తో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.13 వ వార్డులో ఇంటింటికి వెళ్లి ఓట్లు అడుగుతూ ముందుకు సాగారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయనని ఈ అవకాశం ఇచ్చిన మంత్రి సవితమ్మ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

గౌడనహళ్ళి పంచాయితీ లో వైసీపీ నుండి టీడీపీ లో చేరిన ఆరు కుటుంబాలు



మడకశిర అక్టోబర్ 28 సీమ వార్త మండల పరిధిలోని గౌడనహళ్ళి పంచాయితీలోని పది కుటుంబాలు మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో లో సరస్వతి ,నరేష్ లకు సంబదించిన ఆరు కుటుంబాలు వైసీపీ కి రాజీనామా చేసి టీడీపీ లో బుధవారం చేరినారు. ఈ కార్యక్రమం లో గౌడనహళ్ళి జమ్మానిపల్లి తురకవాండ్ల పల్లి సీనియర్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

38వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి గజ్జల శాంతి ప్రచారం

మంచం గుర్తుకు ఓటు వేయాలని గజ్జల నరేష్ అభ్యర్థన



తాడిపత్రి, అక్టోబర్ 28 సీమవార్త: తాడిపత్రి మున్సిపాలిటీ 38వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి గజ్జల శాంతి తరపున బుధవారం సాయంత్రం భగత్ సింగ్ నగర్ లో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఆమె భర్త గజ్జల నరేష్ ఆధ్వర్యంలో వీధి వీధినా తిరుగుతూ ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. శాంతికి కేటాయించిన మంచం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా గజ్జల నరేష్ మాట్లాడుతూ.. వార్డులోని ప్రధాన సమస్యలైన డ్రైనేజీ, తాగునీటి సమస్య, వీధి దీపాలు, రోడ్ల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా వార్డు అభివృద్ధికే తమ ప్రాధాన్యత ఉంటుందని, గెలిచిన తర్వాత ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రచారానికి భగత్ సింగ్ నగర్ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. స్థానికులు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి ప్రచారంలో పాల్గొన్నారు.

మలపనగుడి పరిసర గ్రామాల్లో కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ప్రారంభం

...ఎంపీటీసీ అభ్యర్థి గవిసిద్ద నాయక్, జెడ్పీటీసీ అభ్యర్థి ఎం వన్నూరుస్వామికి మద్దతుగా మాజీ ఎంపీపీ పవిత్ర ప్రచారం



డి.హీరేహాల్, అక్టోబర్ 28 (సీమవార్త): మలపనగుడి పరిసర గ్రామాల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం మొదటి రోజు ఘనంగా ప్రారంభమైంది. ఎంపీటీసీ అభ్యర్థి గవిసిద్ద నాయక్, జెడ్పీటీసీ అభ్యర్థి ఎమ్ వన్నూరుస్వామికి మద్దతుగా కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఓటర్లను కలుస్తూ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. మలపనగుడి టీడీపీ ఇన్‌చార్జి రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రచారం కొనసాగగా, మలపనగుడి నుంచి కృష్ణమూర్తి, తిమ్మప్ప, హనుమయ్య, దురుగన్న పాల్గొన్నారు. సిద్ధాపురం గ్రామానికి చెందిన తాయన్న, సిద్ధలింగ, నాగరాజు, మోహన్‌బాబు, కృష్ణ, నాగలింగ, భాస్కర్, స్టోర్ డీలర్ హనుమంతు ప్రచారంలో పాల్గొని కూటమి అభ్యర్థులకు మద్దతుగా నిలిచారు. అలాగే హెచ్.ఎస్. తండాకు చెందిన నరసింగ్ నాయక్, రెడ్డి నాయక్, ఉపేంద్ర నాయక్, రాము నాయక్, వీరేష్ నాయక్, నాగు నాయక్, రవి నాయక్, సంజు నాయక్, నీల నాయక్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పాల్గొనడంతో మొదటి రోజు ప్రచారం ఉత్సాహంగా సాగింది. గ్రామాల్లో కూటమి అభ్యర్థులను పరిచయం చేస్తూ, ఎన్నికల్లో వారికి మద్దతు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు.

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటాం సైకిల్ గుర్తుకు ఓటు వేయండి యువనేత పవన్ కుమార్ గౌడ్



గుంతకల్ అక్టోబర్ 28 సీమా వార్త గుంతకల్లు పట్టణం మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి, యువనేత పవన్ గౌడ్ గారు పేర్కొన్నారు.ఈరోజు ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా తన సతీమణి మున్సిపల్ చైర్మన్ టిడిపి అభ్యర్థిగా యశోద గారి మద్దతుగా 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి టీ రామంజినమ్మ తో కలిసి వార్డు నందు పర్యటించడం జరిగింది. చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థులు ప్రజలకు అందుబాటులో ఉంటారని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడంలో నిరంతరం కృషి చేస్తూ ప్రజల అందుబాటులో ఉంటు అభివృద్ధికి పాటుపడతారని. త్రాగునీరు, డ్రైనేజీ, విధిదీపాలు వంటి ఇతర ఇతర సమస్యలను పరిష్కరిస్తామని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని ఓటును అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో 5వ వార్డు లో టిడిపి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఎంపిటిసి అభ్యర్థి ఇంటింటి ప్రచారం

కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ అద్దతు కోరిన నంద్యాల ఆదిలక్ష్మి



యాడికి అక్టోబర్ 28 (సీమ వార్త) యాడికి ఐదో నంబరు ఎంపిటిసి టిడిపి అభ్యర్థి నంద్యాల ఆదిలక్ష్మి బుధవారం హాస్పిటల్ కాలనీలో ప్రచారం ఆమె భర్త నంద్యాల రంగస్వామి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కూటమి ప్రభుత్వం ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు నంద్యాల ఆదిలక్ష్మికి కేటాయించిన సైకిల్ గుర్తుకు మరియు జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేయుచున్న వేలూరి రంగయ్య సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు ప్రచారంలో భాగంగా నంద్యాల రంగస్వామి మాట్లాడుతూ కాలనీలోని ఉన్నటువంటి సమస్యలపై దృష్టి ఉంచి అభివృద్ధికి తన ప్రాధాన్యత ఉంటుందని గెలిచిన తర్వాత ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో పాల్గొన్న చిట్టెపు చంద్రశేఖర్ రెడ్డి కూన వెంకటస్వామి పోలా రామాంజనేయులు పెయింటర్ విజయ్ మేకల నాగార్జున బలం శ్రీనివాసులు కాలనీవాసులు పాల్గొన్నారు.

జగన్ రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ఎవ్వరూ భయపడరు

జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



పులివెందుల అక్టోబర్ 28 (సీమ వార్త): జగన్ రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ఎవరూ భయపడేవారు లేరని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పూలంగల వద్ద బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి వివేక హత్య కేసులో తమపై జగన్ తప్పుడు ప్రచారం చేశారని విరుచుకుపడ్డారు. వివేకా హత్య కేసులో తనతోపాటు టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవిని ఇరికించాలని ప్రయత్నాలు చేసినట్లు ఆదినారాయణ రెడ్డి తెలిపారు. రెండేళ్లు కళ్ళు మూసుకుంటే తాము అధికారంలోకి వస్తామని కలలు కంటున్నారని ఈ జన్మలో జగన్ ముఖ్యమంత్రి కాలేరని ద్వజమెత్తారు. టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి మాట్లాడుతూ వైసీపీ నాయకులకు మాటలతో కాదు చేతులతోనే సమాధానం చెబుతామని టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి హెచ్చరించారు. పులివెందుల పట్టణ పరిధిలోని పూలంగల వద్ద బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో ఏకగ్రీవాల గురించి ప్రస్తావించే హక్కు జగన్కు లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో 33 వార్డులను ఏకగ్రీవం చేసుకున్న విషయాన్ని జగన్ గుర్తుంచుకోవాలన్నారు. అప్పుడు ప్రజాస్వామ్య పద్ధతిన ఎన్నికలు జరిగి ఉంటే ఇప్పుడు కూడా అదే పద్ధతిలో ఎన్నికలు జరుగుతున్నాయని ఈ విషయం జగన్ గ్రహించాలన్నారు. వందలాది మందిని అవినాష్ రెడ్డి వెంకటేష్ కొని నామినేషన్ కార్యాల వద్దకు వెళ్లి కాల్పులు జరిగే వరకూ పరిస్థితిని తీసుకొచ్చారన్నారు. అవినాష్ రెడ్డికి ఎన్నికల నిబంధనలు తెలియవా అని ప్రశ్నించారు. ఎలాగైనా టిడిపి వారు నామినేషన్ వేయకుండా అడ్డంకులు సృష్టించేలా అవినాష్ రెడ్డి కుట్రలు పడినారన్నారు. ఎప్పటికైనా వైసీపీ నాయకులకు మాటలతో కాదని చేతులతోనే సమాధానం చెబుతామని మరోమారు హెచ్చరించారు

ప్రజా సంక్షేమమే ధ్యేయం.. అభివృద్ధే లక్ష్యం గా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది

గుంతకల్ నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ వాసగిరి మణికంఠ

జనసేన ఎన్నికల ప్రచారం జోరు ప్రజల నుంచి ఆత్మీయ స్వాగతం



గుంతకల్ అక్టోబర్ 28 సీమా వార్త గుంతకల్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన పార్టీ గుంతకల్ నియోజకవర్గ ఇంచార్జ్ వాసగిరి మణికంఠ 14వ వార్డు జనసేన కౌన్సిలర్ అభ్యర్థి శ్రీ కొండపల్లి అంజనేయులు తో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, గుంతకల్ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.ప్రచారంలో భాగంగా ప్రజలు చూపించిన ఆత్మీయ స్వాగతం, అపారమైన ఆదరణ తమకు ఎంతో సంతోషాన్ని కలిగించాయని జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు.నవంబర్ 1న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించండి గుంతకల్ కూటమి చైర్‌పర్సన్ అభ్యర్థి యశోదమ్మ తో పాటు, 14వ వార్డు జనసేన కౌన్సిలర్ అభ్యర్థి కొండపల్లి ఆంజనేయులు కి తమ అమూల్యమైన ఓటును వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని జనసేన నాయకులు ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యే ప్రచార జోరు

18,19,20 వార్డుల్లో జేసీ అమ్మిత్ రెడ్డి విస్తృత ప్రచారం

పట్టణ అభివృద్ధికే కూటమికి ఓటు వేయండి: జేసీ అమ్మిత్ రెడ్డి





తాడిపత్రి, అక్టోబర్ 28 (సీమవార్త): తాడిపత్రి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే జేసీ అమ్మిత్ రెడ్డి దూసుకుపోతున్నారు. కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని హరిజనవాడ, అంబేద్కర్ నగర్, జయనగర్ ప్రాంతాల్లోని 18, 19, 20 వార్డుల్లో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సైకిల్ గుర్తుకే మన ఓటు, తాడిపత్రి అభివృద్ధికే మన ఓటు అంటూ ప్రజల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జేసీ అమ్మిత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాడిపత్రి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తాడిపత్రిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలోనే పట్టణానికి మహర్దశ పట్టిందని తెలిపారు. మున్సిపాలిటీలో కూడా కూటమి అభ్యర్థులు గెలిస్తే డబుల్ ఇంజన్ సర్కార్ తో అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందన్నారు.వార్డుల్లోని డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు, వీధి దీపాల సమస్యలన్నీ ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జేసీ అనుచరులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. ఎమ్మెల్యే రాకతో ఆయా వార్డుల్లో కోలాహలం నెలకొంది.

గాంధీనగర్, దుర్గానగర్ లలో వైసీపీ విస్తృత ప్రచారం

జెడ్పీటీసీ అభ్యర్థి రామక్క ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించండి

1వ వార్డు వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి డీసీ రోజా మారుతీ



సోమందేపల్లి అక్టోబర్ 28 సీమ వార్త ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళుతున్నాం అని, ప్రజలకు సంక్షేమ పథకాలు చేరడం లేదని వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి రామక్క , ఎంపీటీసీ అభ్యర్థులను 1వ వార్డు ఎంపీటీసీ అభ్యర్థి డీసీ రోజా మారుతీ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రాల్లోని గాంధీనగర్, దుర్గా నగర్ కాలనీలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది. ఇంటింటికి వెళ్లి ఓటర్లని ఓట్లు అడుగుతూ విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ హయాంలో చేసిన అభివృద్ధి పనులు, జగన్ ఇచ్చిన సంక్షేమ పథకాలు గురించి ఓటర్లకు వివరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగభూషణరెడ్డి, డీసీ మారుతి, సురేష్, ఆదినారాయణరెడ్డి, వడ్డే అంజి, నరసింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో ఎస్ఆర్ఐటీ విద్యార్థుల ప్రతిభ



ప్రొద్దుటూరు, అక్టోబర్ 28, (సీమవార్త): సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్ఆర్ఐటీ) కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో ఈసీఈ విభాగానికి చెందిన ఆరుగురు బీటెక్ తుది సంవత్సరం విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. బెంగళూరుకు చెందిన డెస్టినేషన్ కెరీర్ సంస్థ సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఇంటర్న్ పోస్టుల భర్తీకి నిర్వహించిన ఎంపికల్లో వీరు ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ.3 లక్షల వేతన ప్యాకేజీ లభిస్తుందని శిక్షణ, నియామకాల అధికారి నజీర్ వెల్లడించారు. విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడంపై కళాశాల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వెంకటేశ్వర రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు అభినందనలు తెలిపారు.

జోరుగా సాగుతున్న ఎంపీటీసీ అభ్యర్థి నాగరాజు ప్రచారం



రొద్దం, అక్టోబర్ 28 (సీమవార్త): రొద్దం మండలంలోని పెద్దమంతూరు ఎంపీటీసీ అభ్యర్థి చెరుకూరు పి.నాగరాజు ప్రచారం జోరుగా సాగుతోంది. స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇంటింటా తిరుగుతూ అభ్యర్థి నాగరాజుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ యమ్. నరహరి, జీ. రాము, పీ యమ్. శంకర్, మాజీ డైరెక్టర్ టీ. వెంకటేష్ లు, టీ.గోపీ,నీరుగంటి మారుతి తది తర కూటమి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అభ్యర్థి సంతకం, అధికార పత్రం లేకుండానే ఉపసంహరణా .

ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్పందించాలి.

చిగిచెర్ల ఎంపీటీసీ ఉపసంహరణను రద్దు చేయాలి.

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సాకే వినయ్ కుమార్ డిమాండ్.



ధర్మవరం అక్టోబర్ 28 సీమ వార్త: ధర్మవరం మండలం చిగిచెర్ల ఎంపీటీసీ స్థానానికి బహుజన్ సమాజ్ పార్టీ తరఫున నామినేషన్ దాఖలు చేసిన బండారు కృష్ణవేణి అభ్యర్థిత్వ ఉపసంహరణ ప్రక్రియ నిబంధనలకు విరుద్ధంగా జరిగింది. అభ్యర్థి బండారు కృష్ణవేణి ఉపసంహరణ పత్రంపై ఎలాంటి సంతకం చేయలేదు. తన తరఫున ప్రతిపాదకుడు ఆదినారాయణ ఉపసంహరణ పత్రం సమర్పించేందుకు ఎలాంటి రాతపూర్వక అధికార పత్రం కూడా ఇవ్వలేదు. ఉపసంహరణకు అంగీకరిస్తున్నట్లు ఆమె ఎలాంటి వీడియో ప్రకటన చేయలేదు. అయినప్పటికీ, అక్టోబర్ 27వ తేదీన మధ్యాహ్నం సుమారు 3.20 గంటల సమయంలో ప్రతిపాదకుడు ఆదినారాయణ ద్వారా ఉపసంహరణ ప్రక్రియ నిర్వహించడం తీవ్ర అభ్యంతరకరమని బీఎస్పీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జి సాకే వినయ్ కుమార్ పేర్కొన్నారు. అభ్యర్థికి తెలియకుండా, ఆమె సంతకం మరియు రాతపూర్వక అధికార పత్రం లేకుండా ఉపసంహరణ ప్రక్రియ ఎలా నిర్వహించారనే ప్రశ్నకు రిటర్నింగ్ అధికారి సమాధానం చెప్పాలని సాకే వినయ్ కుమార్ డిమాండ్ చేశారు. అభ్యర్థిని స్వయంగా సంప్రదించి ఆమె నిర్ణయాన్ని నిర్ధారించకపోవడం, సంబంధిత పత్రాల చట్టబద్ధతను సమగ్రంగా పరిశీలించకుండా ఉపసంహరణను ఆమోదించడం ఎన్నికల అధికారుల విధి నిర్వహణపై అనుమానం తలెత్తుతోశీదని, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం, 1994, దాని కింద రూపొందించిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (ఎన్నికల నిర్వహణ) నియమాలు, 2006లోని రూల్ 14(1) ప్రకారం అభ్యర్థి స్వయంగా ఉపసంహరణ నోటీసు సమర్పించని సందర్భంలో, ఆమె రాతపూర్వకంగా అధికారం ఇచ్చిన ప్రతిపాదకుడు లేదా ఎన్నికల ఏజెంట్ ద్వారానే నిబంధనల ప్రకారం నోటీసు సమర్పించాలి. ఈ వ్యవహారంలో అభ్యర్థి సంతకం లేదని, అధికార పత్రం కూడా ఇవ్వలేదని స్పష్టంగా చెబుతున్నందున, ఉపసంహరణకు ఆధారంగా తీసుకున్న అసలు పత్రాలను బహిర్గతం చేసి, వాటిని ఏ విధంగా పరిశీలించి ఆమోదించారో రిటర్నింగ్ అధికారి వివరించాలని బీఎస్పీ డిమాండ్ చేస్తోంది.ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘానికి బహుజన్ సమాజ్ పార్టీ తరఫున అధికారిక ఫిర్యాదు అందజేస్తామని సాకే వినయ్ కుమార్ తెలిపారు. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. చిగిచెర్ల ఎంపీటీసీ స్థానంలో జరిగిన ఉపసంహరణను రద్దు చేసి, బండారు కృష్ణవేణి అభ్యర్థిత్వాన్ని పునరుద్ధరించేందుకు వర్తించే ఎన్నికల చట్టాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ డిమాండ్ చేస్తోంది.

టీడీపీ అభ్యర్థులను గెలిపించండి

-- గీతానగర్, ఇందిరానగర్ ప్రచారంలో సీసీ హరి, ఎంపీటీసీ అభ్యర్థి డీఆర్



సోమందేపల్లి అక్టోబర్ 28 సీమ వార్త మండల కేంద్రంలోని గీతానగర్, ఇందిరానగర్ కాలనీలలో బుధవారం ఎంపీటీసీ అభ్యర్థి డీఆర్ సోమశేఖర్ కు మద్దతుగా సీసీ హరి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం మంత్రి సవిత సమక్షంలో అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి చేయడంతో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కొనియాడారు. జడ్పీటీసీ అభ్యర్థి జయంతి,14 మంది ఎంపీటీసీ లను గెలిపించి మంత్రి సవిత కు బహుమతిగా అందిస్తామన్నారు. ఎంపీటీసీ అభ్యర్థి డిఆర్ సోమశేఖర్ తో కలిసి ఇంటి ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అభ్యర్థి నీరుగంటి చంద్రశేఖర్, టౌన్ కన్వీనర్ వడ్డీ సూరి,సిసి హరి, సోమశేఖర్, గట్టా మహేంద్ర, యరజోడు జయరాములు, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్, దాసరి శ్రీనాథ్, అమర్నాథ్, మైలర్ యాదవ్, కిష్టప్ప, ఈశ్వర్ రెడ్డి, పల్లా నరసింహులు, ఆకుల అనిల్ కుమార్,గంగాధర, మాజీ వార్డు మెంబర్ రామకృష్ణ యాదవ్, దాసరి శ్రీనివాసులు, భగవంతు,గోవిందు, మంచాల హనుమంతు, శ్రీనివాసులు,రాజు ,శేషు భాష,సజ్జరాయుడు తదితరనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై యువత అప్రమత్తంగా ఉండాలి



ప్రొద్దుటూరు, అక్టోబర్ 28, (సీమవార్త): గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఆరోగ్యంతో పాటు భవిష్యత్తు కూడా దెబ్బతింటుందని ఈగల్ అధికారులు హెచ్చరించారు. మైదుకూరు రోడ్డులోని రాణీ తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం కుటుంబ సంబంధాలను దెబ్బతీసి, జీవితాలను సమస్యల్లోకి నెడుతుందని వివరించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ లక్ష్యసాధనపై దృష్టి సారించాలని సూచించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ సైతం పోలీసు అధికారులు తెలిపిన సూచనలను పాటిస్తూ మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ గోవర్ధన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ అయ్యూబ్ ఖాన్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్. వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్ జి. సుబ్బరాయుడు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుంతకల్ పట్టణ అభివృద్ధికి రూ.100 కోట్ల నిధులు కేటాయింపు

అభివృద్ధి కొనసాగాలంటే కూటమి అభ్యర్థులను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి

గుంతకల్ మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి





గుంతకల్ అక్టోబర్ 28 సీమా వార్త గుంతకల్ పట్టణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం రూ.100 కోట్ల నిధులు కేటాయించిందని, పట్టణంలో అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని గుంతకల్ మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గుంతకల్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ, 6వ వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం నిర్ణయించిన తెలుగుదేశం పార్టీ 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నగర్ డోన్ అశ్విని గారిని, 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బోయ రమేష్ గారిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.అదేవిధంగా మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి ఆర్. యశోద గౌడ్ ని కూడా సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించి గుంతకల్ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.4వ వార్డులో అభివృద్ధి పనులకు ప్రత్యేక ప్రాధాన్యత,4వ వార్డులో డ్రైనేజీలు, సీసీ రోడ్లు, వాటర్ పైప్‌లైన్ వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు ఇప్పటికే నిధులు కేటాయించి కొన్ని పనులు ప్రారంభించామని నారాయణస్వామి తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం ఇప్పటికే కేటాయించిన నిధులతో పాటు మరో రూ.25 లక్షలను అభివృద్ధి పనుల కోసం కేటాయించినట్లు వెల్లడించారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజలు గెలిపించే టీడీపీ అభ్యర్థి ద్వారా మిగిలిన అభివృద్ధి పనులను పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.6వ వార్డులో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం 6వ వార్డులోని సుంకలమ్మ దేవాలయం పరిసర ప్రాంతాల్లో చిన్నపాటి వర్షానికే మురుగునీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని ఆయన గుర్తుచేశారు. ఆ ప్రాంతంలో సీసీ రోడ్లు నిర్మించడంతో పాటు డ్రైనేజీ సమస్యలను పరిష్కరించి, వర్షపు నీరు నిలిచిపోకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.యువతకు ఉపాధి.. గుంతకల్‌కు పారిశ్రామిక అభివృద్ధి,సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ, భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందని నారాయణస్వామి తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వివిధ పరిశ్రమలను తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా పాత కొత్తచెరువు గ్రామం సమీపంలో సుమారు 100 ఎకరాల్లో పారిశ్రామిక హబ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని, సంబంధిత పనులు పూర్తయితే గుంతకల్ పట్టణంతో పాటు మండలంలోని యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.గుంతకల్ పట్టణంలో అభివృద్ధి పనులు మరింత వేగంగా కొనసాగాలన్నా, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నా కూటమి పాలన కొనసాగడం అవసరమని ఆయన అన్నారు. ప్రజల సంక్షేమం, పట్టణ ప్రగతి, భవిష్యత్తు తరాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కూటమి అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

రోజు రోజుకూ ఊపందుకుంటున్న ఎన్డీఏ ప్రచారం

చైర్మన్ అభ్యర్థి పరిశే సుధాకర్‌కు సైకిల్ గుర్తుపై ఓటేయండి...

ప్రజలకు అందుబాటులో ఉండి వార్డుల అభివృద్ధికి కృషి చేసే అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలి...

ఎన్డీఏ కూటమి అభ్యర్థుల కమలం, సైకిల్ గుర్తులపై ఓటు వేసి వేయించి మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడండి..

హరీష్ బాబు..





ధర్మవరం రూరల్ అక్టోబర్ 28 సీమ వార్త:-- ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం రోజురోజుకూ ఊపందుకుంటోంది. కూటమి అభ్యర్థులకు ప్రజల మద్దతు కూడగట్టే లక్ష్యంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు బుధవారం ధర్మవరం పట్టణంలోని 16వ, 33వ, 21వ, 19వ వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల్లో బీజేపీ అభ్యర్థులతో కలిసి ప్రజలను కలుసుకుంటూ ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి మద్దతు కోరారు. ఈ సందర్భంగా 16వ వార్డు బీజేపీ అభ్యర్థి కృష్ణాపురం రజియా బేగం, 33వ వార్డు అభ్యర్థి పూలకుంట్ల సరస్వతి, 21వ వార్డు అభ్యర్థి దాసరి అఖిల, 19వ వార్డు అభ్యర్థి గుండా పద్మావతితో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి హరీష్ బాబు ఆయా వార్డుల్లో పర్యటించారు. స్థానిక ప్రజలను నేరుగా కలుసుకొని అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని, కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, వార్డుల అభివృద్ధికి కృషి చేసే అభ్యర్థులకు ప్రజలు తమ మద్దతు అందించాలని హరీష్ బాబు కోరారు. ప్రజల అవసరాలను గుర్తించి, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందేలా అభ్యర్థులు పనిచేయాలని సూచించారు. బీజేపీ అభ్యర్థులను కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ధర్మవరం మున్సిపాలిటీ చైర్మన్ పదవికి ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పరిశే సుధాకర్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని హరీష్ బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఇస్లాపురం గడ్డపై టీడీపీ గెలుపే లక్ష్యం.

:-చైర్మన్ అభ్యర్థి త్రివేంద్రమూర్తి.

:-1వ వార్డు అభ్యర్థి హనుమంతు,

కన్వీనర్ శ్రీరాములు యాదవ్ ఇంటింటి ప్రచారం.



పెనుకొండ అక్టోబర్ 28సీమవార్త.మండలం లోని 1వ వార్డు ఇస్లాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా మంత్రి సవిత టీడీపీ అభ్యర్థి హనుమంతు తరుపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు.సైకిల్ గుర్తుకు ఓటు వేయాలన్నారు.ప్రతి గడపకు టీడీపీ సందేశం.. ప్రతి ఇంటికీ అభివృద్ధి నినాదం తో ముందుకెళ్తున్నారు.గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకుంటూ, కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.కార్యకర్తల ఉత్సాహం.. నాయకుల ఐక్యత.. గెలుపే లక్ష్యంగా ప్రచార చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో కన్వీనర్ శ్రీరాములు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి శ్రేణులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు.

మునయ్య కుటుంబానికి అండగా ఉంటాం..

రాఘవరెడ్డి, కమిషనర్ భరోసా

ప్రొద్దుటూరు, అక్టోబర్ 28, (సీమవార్త): ప్రొద్దుటూరు పురపాలక సంఘం 3వ డివిజన్‌లో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న కులూరు మునయ్య మృతి పట్ల ప్రతిపాదిత మున్సిపల్ చైర్మన్ నంద్యాల రాఘవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ సంతాపం వ్యక్తం చేశారు. మునయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు కార్మికులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, వారి కృషి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. మునయ్య మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, సూపర్‌వైజర్ నూర్ భాష, కార్మిక నాయకులు సాల్మన్, చంటి, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణపై పోలింగ్ సిబ్బందికి శిక్షణ



నల్లమాడ:అక్టోబర్ 28(సీమ వార్త): మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రీసైడింగ్ అధికారులు,(పీఓలు) ఏపీఓలకు (ఏపీ ఓ ఎస్) ఉపాధ్యాయులకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, ఎంపీడీవో అంజినప్ప, వెలుగు ఏపీఎం గోపాల్, ఎంఈఓ యుగంధర్ రెడ్డి, ఎంఈఓ-2 సురేష్ బాబు పాల్గొని పోలింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించడం,పోలింగ్ రోజున అనుసరించాల్సిన విధివిధానాలు,పోలింగ్ సిబ్బంది బాధ్యతలు, ఎన్నికల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు.అయితే ఎన్నికల విధులను సమర్థవంతంగా, పారదర్శకంగా,ఎన్నికల నియమావళికి అనుగుణంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలను ఈ శిక్షణ కార్యక్రమంలో వివరించారు. దీంతో సంబంధిత అధికారుల సమన్వయంతో,పరస్పర సహకారంతో ఎన్నికల విధులను బాధ్యతా యుతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పిఓలు, ఏపీవోలు,ఉపాధ్యాయులు, పోలింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగ , గర్భిణి ఉద్యోగులను ఎన్నికల విధుల నుండి మినహాయించాలి- ఏపీటీఎఫ్

ధర్మవరం అక్టోబర్ 28 సీమవార్త : ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల విధుల నుంచి వికలాంగ, గర్భిణి,ఆనారోగ్య సమస్యలతో బాధపడే వారిని,60 సం,, పై బడి వయసు కలిగిన వారిని మినహాయింపు ఇవ్వాలని ఏపీటీఎఫ్ సత్య సాయి జిల్లా శాఖ పక్షాన రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ బి కె. ముత్యాలప్ప, జిల్లా ఉపాధ్యక్షుడు సానే రవీంద్ర రెడ్డి ధర్మవరం మండల అసిస్టెంట్ ఎన్నికల అధికారి, ఎంపీడీవో వెంకటేశులు కు ప్రాతినిధ్యం చేయడం జరిగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం మే ఆలాంటి వారిని ఎన్నికల విధుల నుంచి మినహాయించాలని సూచిస్తూ ఉత్తర్వులు జారీచేసింది అని వారు తెలిపారు. ఆ ఉత్తర్వుల మేరకు అలాంటి వారికి మినహాయింపు ఇవ్వాలని , విధుల్లోపాల్గొంటున్న వారికి కనీస వసతులు కల్పించాలని ఏపీటీఎఫ్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ధర్మవరం రూరల్, పట్టణ అధ్యక్షులు ఈశ్వరయ్య గోపి లు పాల్గొన్నారు.

జీఐసీ కాలనీలో 70పాకెట్ల బీయ్యం పట్టి వేత.



పెనుకొండ అక్టోబర్ 28 సీమవార్త. స్థానిక పట్టణంలోని జీఐసీ కాలనీలో బీయ్యం దిగుమతి బుధవారం సాయంత్రం హంగామా జరిగింది. కాలనీకి చెందిన వజ్రం వెంకటేశులు కర్నూలు నుంచి 70 ప్యాకెట్లు సోనామసూరి బియ్యం తెప్పించుకున్నారు. ఈ క్రమంలో పెద్ద మొత్తంలో బియ్యం దిగుమతి అవుతుందని సమాచారంతో మున్సిపల్ జోనల్ ఆఫీసర్ రామాంజనేయులు పోలీసులు అక్కడికి బియ్యం రవాణా పై అరా తీశారు. మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులకు సమాచారం తెలపడంతో జీఐసీ కాలనీలో బియ్యం రవాణా ఎలక్షన్ ఎన్సీసీ టీం జోనల్ ఆఫీసర్ రామాంజనేయులు, సీఎస్డీటీ ప్రభావమ్మ బీయ్యాన్ని సీజ్ చేసి తహశీల్దార్ కార్యాలయం లోని గోడన్ కు తరలించారు.

ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్, ఎస్పీ



ప్రొద్దుటూరు, అక్టోబర్ 28, (సీమవార్త): జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అధికారులకు సూచించారు. బుధవారం ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, జమ్మలమడుగు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను వారు పరిశీలించారు. అనంతరం జమ్మలమడుగు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం.. అవసరమైన వారికి వీల్‌చైర్ల అందజేత



ప్రొద్దుటూరు, అక్టోబర్ 28, (సీమవార్త): దివ్యాంగులు, వృద్ధులకు తోడ్పాటునందించే లక్ష్యంతో రోటరీ క్లబ్ ప్రొద్దుటూరు ఆధ్వర్యంలో బుధవారం రోటరీ ఐ హాస్పిటల్ సభాభవనంలో 10 వీల్‌చైర్లను పంపిణీ చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు కె. రమేష్ రెడ్డి, కార్యదర్శి జి. శ్రీధర శర్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీడీజీ సాధు గోపాలకృష్ణ హాజరయ్యారు. పంపిణీ చేసిన వీల్‌చైర్లలో రెండింటిని ఆర్టీసీ బస్టాండ్‌కు, మిగిలిన ఎనిమిదింటిని వృద్ధాశ్రమాలకు, దివ్యాంగులకు అందజేశారు. వీల్‌చైర్లను సమకూర్చిన కొవ్వూరు గ్రాండ్ త్రీ స్టార్స్, క్లబ్ కార్యదర్శి జి. శ్రీధర శర్మకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన వారికి అల్పాహారం అందించిన క్లబ్ అధ్యక్షుడు కె. రమేష్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఎం. సూర్యనారాయణ రెడ్డి, గుర్రం రామకృష్ణ, బాల సూర్యారావు, ఉపాధ్యక్షుడు కె. రవికుమార్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కె. నాగ సునీల్ కుమార్, బాబా, జి.వి. రమణాచారి, కె. మల్లికార్జున, అగ్గరపు వెంకటేష్, బాలుడు, గీతా భావిత తదితరులు పాల్గొన్నారు. వీల్‌చైర్లను స్వీకరించిన లబ్ధిదారులు, వారి తల్లిదండ్రులు, వృద్ధాశ్రమాల నిర్వాహకులకు అధ్యక్షుడు, కార్యదర్శి ధన్యవాదాలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

యాడికిలో తాగునీరు వృథా..

పట్టించుకునే వారు లేరా

జడ్పీహెచ్ఎస్ పాఠశాల సమీపంలోని వాటర్ ట్యాంకుల నుంచి రాత్రివేళల్లో నీటి వృథా



యాడికి అక్టోబర్ 28 (సీమ వార్త) యాడికి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల సమీపంలో ఉన్న వాటర్ ట్యాంకుల నుంచి నీరు వృథాగా పోతున్నా సంబంధిత అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో ట్యాంకుకు నీటిని వదులుతున్నారు మార్నింగ్ వరకు ట్యాంక్ కు నీళ్లు ఎక్కుతూనే ఉంటాయి ఆ సందర్భంలో విలువైన తాగునీరు వృథా అవుతోందని ప్రజలకు తాగునీటిని అందించాల్సిన వాటర్ ట్యాంకుల వద్దే నీరు వృథా అవుతుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నీటి వృథాను అరికట్టాల్సిన సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, నీటి వృథాకు కారణాలను గుర్తించి, సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. రాత్రివేళల్లో నీటిని ఎందుకు వదులుతున్నారు? దీనిపై అధికారులు విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

రబ్బర్ బుల్లెట్ తగిలి గాయపడిన యువకుడిని పరామర్శించిన శ్రీ వైయస్ జగన్

,,-ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటామని భరోసా ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి

పులివెందుల అక్టోబర్ 28 (సీమ వార్త): పులివెందులలో పోలీసుల కాల్పుల్లో రబ్బర్ బుల్లెట్ తగిలి తీవ్రంగా గాయపడిన వైఎస్సార్సీపీ కార్యకర్త గండికోట పవన్ కుమార్‌ను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పరామర్శించారు. పులివెందుల పట్టణానికి చెందిన గండికోట నాగభూషణం కుమారుడు పవన్ కుమార్ ఈ నెల 17వ తేదీన నామినేషన్ సందర్భంగా జరిగిన పోలీసుల కాల్పుల్లో కాలికి రబ్బర్ బుల్లెట్ తగిలి తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో పులివెందుల పర్యటనలో ఉన్న వైయస్ జగన్‌ను పవన్ కుమార్ కలిసి తనకు జరిగిన ఘటనను వివరించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ ఆరోగ్య పరిస్థితిని, గాయం తీవ్రతను వైయస్ జగన్ అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, ఎలాంటి ఆందోళన చెందవద్దని పవన్ కుమార్‌కు భరోసా ఇచ్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని వైయస్ జగన్ హామీ ఇచ్చారు.

నూతన ఉత్పత్తుల అభివృద్ధి ప్రక్రియ" అనే అంశంపై గెస్ట్ లెక్చర్ కార్యక్రమం



పులివెందుల అక్టోబర్ 28 (సీమ వార్త): పులివెందులలోని ఆహార సాంకేతిక కళాశాలలో విద్యార్థులకు ఆహార రంగంలో నూతన ఉత్పత్తుల అభివృద్ధి ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు "నూతన ఉత్పత్తుల అభివృద్ధి ప్రక్రియ" అనే అంశంపై గెస్ట్ లెక్చర్ కార్యక్రమాన్ని 28 అక్టోబరు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన డాక్టర్ ఎస్. చెన్నకేశవరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న వినియోగదారుల అభిరుచులు, ఆహారపు అలవాట్లు, ఆరోగ్య అవసరాలు, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా నూతన ఆహార ఉత్పత్తులను అభివృద్ధి చేయడం ఆహార పరిశ్రమలో అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని తెలిపారు. నూతన ఆహార ఉత్పత్తుల అభివృద్ధిలో ఆహార భద్రత, పోషక విలువలు, నాణ్యతా ప్రమాణాలు, ఉత్పత్తి వ్యయం, ప్యాకేజింగ్ సాంకేతికతలు మరియు వినియోగదారుల ఆమోదం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్యంగా ఆహార సాంకేతిక విద్యార్థులు వినూత్న ఆలోచనలతో విలువ ఆధారిత ఆహార ఉత్పత్తులను అభివృద్ధి చేయడం ద్వారా పేటెంట్ కు అప్లై చేసుకోవచ్చు అని తెలిపారు మరియు ఆహార పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలను పొందడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కూడా సృష్టించుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డా. ఎమ్. మాధవ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆచరణలో వినియోగించుకునేందుకు ఇటువంటి గెస్ట్ లెక్చర్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఇంచార్జ్ ఇంజినీర్ నజ్మా మాట్లాడుతూ ఆహార పరిశ్రమలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనలు మరియు నూతన ఉత్పత్తుల అభివృద్ధిపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నూతన ఆహార ఉత్పత్తుల అభివృద్ధి, మార్కెట్ అవకాశాలు మరియు పరిశ్రమల అవసరాలకు సంబంధించిన పలు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, కళాశాల అధ్యాపకులు ఇంజినీర్ నజ్మా, డాక్టర్ విమల బీరా, డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ ప్రదీప్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

పామిడి జడ్పీటీసీ మరియు ఎంపీటీసీ లను సత్కరించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్



గుంతకల్ అక్టోబర్ 28 సీమా వార్త గుంతకల్ నియోజకవర్గం పామిడి మండల జడ్పీటీసీ గా ఎన్నికైన పల్లె శ్రీనివాసులు ని మరియు పామిడి మండల మరియు పట్టణ 14మంది ఎంపీటీసీ లు ఈరోజు గుంతకల్లు నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ని ఆయన క్యాంపు కార్యాలయం నందు నూతనంగా ఎన్నికైన పామిడి మండల జడ్పీటీసీ మరియు ఎంపీటీసీ లు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈసందర్భంగా యువనేత గుమ్మనూరు ఈశ్వర్ గారు నూతన ఎంపీటీసీ మరియు జడ్పీటీసీ లను శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈసందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ గారు మాట్లాడుతూ మీరు మీ కర్తవ్యాన్ని కచ్చితంగా తూచా తప్పకుండ పాటించి ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

4వ వార్డులో ఖాదర్ బాషా, ఫయాజ్ బాషా జోరు ప్రచారం

వైసీపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం






తాడిపత్రి, అక్టోబర్ 28 సీమవార్త: తాడిపత్రి మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని 4వ వార్డులో బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముమ్మర ప్రచారం నిర్వహించింది.వైఎస్సార్సీపీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి హీరాపురం ఫయాజ్ బాషా, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా ఆధ్వర్యంలో ఈ ప్రచారం సాగింది. వార్డులోని ప్రధాన వీధులతో పాటు అన్ని సందుల్లో తిరుగుతూ ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఫయాజ్ బాషా మాట్లాడుతూ.. తాడిపత్రి అభివృద్ధి వైఎస్సార్సీపీతోనే సాధ్యమని అన్నారు. పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్యలను తమ హయాంలోనే పరిష్కరించామని, మళ్లీ అధికారంలోకి వస్తే మిగిలిన సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీని అవినీతి రహితంగా, పారదర్శకంగా నడుపుతామన్నారు.ఖాదర్ బాషా మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మైనార్టీలకు పెద్దపీట వేశారని, అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. మైనార్టీలంతా ఏకమై ఫ్యాన్ గుర్తును గెలిపించాలని పిలుపునిచ్చారు.ప్రచారానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మహిళలు, యువకులు స్వచ్ఛందంగా తరలివచ్చి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నాగులూరులో వైకాపాకు షాక్..

వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు టీడీపీలోకి చేరికలు!



ధర్మవరం రూరల్ అక్టోబర్ 28 సీమ వార్త : ధర్మవరం రూరల్ మండల పరిధిలోని మల్కాపురం పంచాయతీ నాగులూరు గ్రామంలో వైకాపాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బుధవారం ఎర్రగుంటలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ సమక్షంలో నాగులూరు గ్రామానికి చెందిన సుమారు 10 కుటుంబాలు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి.ఈ కార్యక్రమంలో నాగులూరు గ్రామానికి చెందిన మునిమడుగు చంద్రాయుడు, మునిమడుగు నారాయణస్వామి, మునిమడుగు పవన్, నందమూరి అనిల్, కొడవండ్లపల్లి నారాయణస్వామి తదితరులు టీడీపీ కండువా కప్పుకుని పార్టీలోకి చేరారు. వారికి పరిటాల శ్రీరామ్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, నాగులూరు గ్రామ టీడీపీ నేతలు లింగప్ప, శ్రీరాములు, నారాయణస్వామి, మల్కాపురం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నేమకల్లులో ఆంజనేయస్వామి పూజలతో వైఎస్సార్సీపీ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

జడ్పీటీసీ అభ్యర్థి ఎం. రాజకుమార్, ఎంపీటీసీ అభ్యర్థి కే. తులసమ్మకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎం. రాధిక





బొమ్మనహాళ్, అక్టోబర్ 28 (సీమవార్త): స్థానిక పరిషత్ ఎన్నికల నేపథ్యంలో బొమ్మనహాళ్ మండలంలోని నేమకల్లు గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు తీసుకున్న అనంతరం ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. జడ్పీటీసీ అభ్యర్థి ఎం. రాజకుమార్, ఎంపీటీసీ అభ్యర్థి కే. తులసమ్మకు మద్దతుగా వైఎస్సార్సీపీ నాయకురాలు ఎం. రాధిక ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం కొనసాగింది.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆలయంలో స్వామివారికి పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం సజావుగా సాగాలని ప్రార్థించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. గ్రామ ప్రజలతో మాట్లాడి స్థానికంగా ఉన్న సమస్యలు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఎంపీటీసీ అభ్యర్థి కే. తులసమ్మ నేమకల్లు గ్రామానికి చెందిన వ్యక్తి కావడంతో స్థానిక ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఎం. రాధిక ప్రజలకు వివరించారు. గ్రామంలో తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ, వీధి సమస్యలు వంటి ప్రజలకు అవసరమైన అంశాలపై ప్రజాప్రతినిధులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, ప్రజలతో మమేకమై ప్రచారం కొనసాగించారు.అలాగే జడ్పీటీసీ అభ్యర్థి ఎం. రాజకుమార్‌కు, ఎంపీటీసీ అభ్యర్థి కే. తులసమ్మకు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన అంశాలుగా ప్రచారం నిర్వహిస్తూ, ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు.గ్రామంలోని పలువురు ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు ఎం. రాధిక, కే. పరమేష్, కే. తులసమ్మ, ఆంజనేయతో పాటు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కోడికొండ, మొరంపల్లి గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్..



చిలమత్తురు అక్టోబర్ 28 సీమ వార్త స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించడంతో పాటు ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించే లక్ష్యంతో జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవిబాబు పర్యవేక్షణలో, హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్ సూచనలతో చిలమత్తూరు మండలంలోని కోడికొండ, మొరంపల్లి గ్రామాల్లో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు ఎన్నికలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ఐ శ్రీధర్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పోలీసులు సూచించారు. ఎన్నికల ప్రక్రియలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉందని, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ కోరారు.

లింగదహాల్‌లో టీడీపీ అభ్యర్థి తిప్పేస్వామి ముమ్మర ప్రచారం

...ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థన



బొమ్మనహాల్, అక్టోబర్ 28 (సీమవార్త): బొమ్మనహాల్ మండలం లింగదహాల్ గ్రామంలో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి జీ. తిప్పేస్వామి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని వీధుల్లో పర్యటిస్తూ ఓటర్లను నేరుగా కలుసుకుని, రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రచారంలో భాగంగా గ్రామస్థులను పలకరిస్తూ ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. గ్రామంలోని ఓటర్లను కలుసుకుని సైకిల్ గుర్తును పరిచయం చేస్తూ ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.

డి.హీరేహాల్‌లో నీలకంఠేశ్వర స్వామి పూజలతో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

...జడ్పీటీసీ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి, ఎంపీటీసీ అభ్యర్థి ఆర్. నీలమ్మ ఆధ్వర్యంలో ప్రచారం ప్రారంభం



డి.హీరేహాల్, అక్టోబర్ 28 (సీమవార్త): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో డి.హీరేహాల్ మండల కేంద్రంలోని శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. జడ్పీటీసీ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి, రెండో ఎంపీటీసీ అభ్యర్థి ఆర్. నీలమ్మ ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్నికల ప్రచారం విజయవంతంగా సాగాలని స్వామివారిని ప్రార్థిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయంలో పూజల అనంతరం నాయకులు ఎన్నికల ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణపై దృష్టి సారించారు. ఓటర్లను నేరుగా కలుసుకుని వారి సమస్యలు, అవసరాలను తెలుసుకుంటూ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ప్రజలతో మమేకమవుతూ స్థానిక సమస్యలను గుర్తించి, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని నాయకులు ప్రస్తావించారు. ఎన్నికల నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తూ ప్రచార కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు సన్నద్ధమయ్యారు. ఆధ్యాత్మిక కార్యక్రమంతో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించడం ద్వారా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపించింది. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం అభ్యర్థులు, నాయకులు పరస్పరం సమన్వయం చేసుకుంటూ ఎన్నికల కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు సింగాడి జగదీష్, రహమతుల్లా, తొండ వెంకటేష్, వలి, సింగాడి మంజునాథ్, నాగరాజ్, వైస్ సర్పంచ్ కరిడి మల్లికార్జున, మాజీ వార్డు సభ్యులు తిమ్మారెడ్డి, శివరెడ్డి, శంకరప్ప, సుభాని, కూనె ప్రహ్లాద్, జాజర్ల బసప్ప, ఎర్రిస్వామి, సింగాడి తిప్పేస్వామి, కాటిగ్గేరి ఎర్రిస్వామి, హనుమంత, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

15వ వార్డులో టీడీపీ ప్రచార జోరు

కూటమి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం



తాడిపత్రి, అక్టోబర్ 28 సీమవార్త: తాడిపత్రి మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని 15వ వార్డులో బుధవారం టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. స్థానిక టీడీపీ నాయకులు వార్డులోని ప్రతి వీధిలో పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి కూటమి అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాకే అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందని, మున్సిపాలిటీలో కూడా కూటమి గెలిస్తేనే వార్డు అభివృద్ధి చెందుతుందని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సైకిల్ గుర్తుకు ఓటేసి కూటమి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేదర వెంకటేశ్వర్లు, అశోక్, ఆలూరు నారాయణ రెడ్డి, రంగారెడ్డి తదితర టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జడ్పీటీసీ,ఎంపీటీసీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం



సోమందేపల్లి అక్టోబర్ 28 సీమ వార్త మండల కేంద్రంలోని చల్లాపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఎంపీటీసీ అభ్యర్థి, సుభాషిణి, జెడ్పీటీసీ అభ్యర్థి జయంతి సిద్ధ లింగప్ప తరపున టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేపట్టారు. గ్రామంలో ప్రతి గడపకు టీడీపీ సందేశం ప్రతి ఇంటికీ అభివృద్ధి నినాదంతో ప్రజలను కలుసుకుంటూ కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించాలని ఓటర్లను కోరారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యకర్తల ఉత్సాహం.. నాయకుల ఐకృత.. గెలుపే లక్ష్యంగా ప్రచారం జరిగింది.ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి శ్రేణులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీటీసీ మరియు జడ్పిటిసి అభ్యర్థుల విజయమే వైయస్సార్ సిపి విస్తృత ప్రచారం.....



గాండ్లపెంట అక్టోబర్ 28 సీమ వార్త..... మండలంలో బుధవారం వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థి కే. రోహిణి, జిల్లా పరిషత్ చైర్మన్ అభ్యర్థి వజ్ర భాస్కర్ రెడ్డితో పాటు ఎంపీటీసీ అభ్యర్థులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఓటర్లను కలుసుకుంటూ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గాండ్లపెంటలో కదిరి నియోజకవర్గ సమన్వయకర్త టీఎస్ మక్బుల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా టీఎస్ మక్బుల్ మాట్లాడుతూ మండలంలోని ఏడు ఎంపీటీసీ స్థానాల అభ్యర్థులతో పాటు జడ్పీటీసీ అభ్యర్థి కే. రోహిణిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు, కార్యకర్తలకు అండగా ఉంటుందని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రతి ఓటరును కలిసి పార్టీ విధానాలను వివరించాలని, ఎన్నికల ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయాలని మక్బుల్ కోరారు. అన్ని ఎంపీటీసీ స్థానాలతో పాటు జడ్పీటీసీ స్థానంలోనూ పార్టీ అభ్యర్థుల గెలుపునకు సమష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, ఎంపీటీసీ అభ్యర్థి ముకిరా, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి సాదత్ అలీ ఖాన్, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బీసీ నాయకుడు నరసింహ గౌడ్, ఎస్సీ నాయకుడు మేకల నరసింహులు, గోపాల్ నాయక్, ఖాజావలి, లోకేష్ రెడ్డి, రామానుజన్ రెడ్డి, ఫయాజ్ అలీ, చలపతి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సన్నిధిలో డీసీ రోజా దంపతులు

ముమ్మర ప్రచారం చేపట్టిన ఎంపీటీసీ రోజా



సోమందేపల్లి అక్టోబర్ 28 సీమ వార్త 1 వ వార్డు వైసీపీ ఎంపీటీసీ డీసీ రోజా తో పాటు 14 ఎంపీటీసీలు, జడ్పీటీసీ గెలవాలని పూజలు చేయించిన వైసీపీ అభ్యర్థి డీసీ రోజా మారుతి కుమార్ అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ముందు బ్యాలెట్ నమూనా కర పత్రం కు పూజలు చేయించారు. ఓటర్లకు జగనన్న చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అడిగారు.

గొడిసెలపల్లిలో కూటమి అభ్యర్థుల ఇంటింటి ప్రచారం

...గొడిసెలపల్లిలో కూటమి అభ్యర్థుల ఇంటింటి ప్రచారం.. కమలం, సైకిల్ గుర్తులకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి



డి.హీరేహాల్, అక్టోబర్ 28 (సీమవార్త): స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా డి.హీరేహాల్ మండలం గొడిసెలపల్లి గ్రామంలో కూటమి అభ్యర్థులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో కూటమి జడ్పీటీసీ అభ్యర్థి బోయ వన్నూరస్వామి, ఎంపీటీసీ అభ్యర్థి హనుమంత రెడ్డి గ్రామంలోని వివిధ కాలనీల్లో పర్యటిస్తూ ఓటర్లను నేరుగా కలిశారు. గ్రామస్థులతో మాట్లాడి తమ అభ్యర్థిత్వాన్ని వివరించారు. ప్రచారంలో భాగంగా జడ్పీటీసీ అభ్యర్థి బోయ వన్నూరస్వామికి కమలం గుర్తుపై, ఎంపీటీసీ అభ్యర్థి హనుమంత రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామంలో ప్రతి వీధిలో పర్యటిస్తూ ఓటర్లను కలిసిన అభ్యర్థులు, ఎన్నికల్లో తమకు మద్దతు తెలిపి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులుగా బాధ్యతాయుతంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వన్నూరస్వామి, వన్నారెడ్డి, తిమ్మారెడ్డి, ప్రకాష్, మంజు, వన్నూరస్వామి, ఈశ్వరప్పతో పాటు గ్రామస్థులు, టీడీపీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఊరూరా ఫ్యాన్ హోరు... గౌకనపల్లి, టి.ఎన్.పల్లి గ్రామాలలో ఫ్యాన్ గుర్తుకే మన ఓటు అంటూ... హరీష్ రెడ్డి విస్తృత ప్రచారం.....

సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయి...





నంబులపూలకుంట: అక్టోబర్ 28 (సీమవార్త):మండలంలోని గౌకనపల్లి పంచాయతీలో బుధవారం వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారంలో జడ్పీటీసీ అభ్యర్థి ముసల్ రెడ్డి గారి అనురాధమ్మ, ఎంపీటీసీ అభ్యర్థి దుద్దుకుంట వెంకటరెడ్డికి మద్దతుగా నాయకులు ఓటర్లను కలిశారు. వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నలు లేవనెత్తారు.ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ ముసల్ రెడ్డి గారి హరీష్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల మేనిఫెస్టో తమకు భగవద్గీతతో సమానమని, గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాకుండా మరికొన్ని హామీలకు మించి ప్రజలకు ప్రయోజనాలు అందించామని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇచ్చామని, రైతులకు అనుకూలంగా వర్షాలు కురిసి వ్యవసాయానికి తోడ్పడ్డాయని అన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల అమలులో నిర్లక్ష్యం వహిస్తోందని హరీష్ రెడ్డి విమర్శించారు. పేద ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపిస్తూ, కూటమి నాయకులు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన నవరత్నాల పథకాలతో పాటు మేనిఫెస్టోలో లేని కొన్ని ప్రయోజనాలను కూడా ప్రజలకు అందించామని ఆయన పేర్కొన్నారు. తమ పార్టీ అభ్యర్థులు ప్రజల ముందుకు ధైర్యంగా వెళ్తున్నారని, ప్రజల మద్దతుతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని తెలిపారు. జడ్పీటీసీ అభ్యర్థి ముసల్ రెడ్డి గారి అనురాధమ్మ, ఎంపీటీసీ అభ్యర్థి దుద్దుకుంట వెంకటరెడ్డికి ఓటర్లు మద్దతు తెలపాలని కోరారు.ఈ ప్రచారంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బడుగు బలహీన మైనార్టీ అభ్యున్నతి వైఎస్ఆర్సిపి తోనే సాధ్యం

- వివిధ వార్డులలో ముమ్మర ప్రచారం





హిందూపురం: అక్టోబర్ 28 సీమ వార్త.హిందూ పురం మున్సిపాలిటీ వైఎస్ఆర్సిపి చైర్ పర్సన్ అభ్యర్థి డి. షాజియా, వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ టి ఎన్ దీపిక అన్నారు. బుధవారం పట్టణంలోని 9వ వార్డు అభ్యర్థి నసరుల్లా 44 వార్డు అభ్యర్థి అసి ఫుల్లా,37 వార్డు అభ్యర్థి ఉఫియా తపస్సుమ్ లతో పాటు వివిధ వార్డులలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా చైర్ ప ర్సన్ అభ్యర్థి షాజియా, నియోజకవర్గ ఇంచార్జ్ టిఎన్ దీపిక మాట్లాడుతూ చంద్రబాబు చేస్తున్న మోసాలను అబద్ధపు హామీలను ప్రజలకు వివరించాలన్నారు. కులమతాలకు అతీతంగా నీ వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించిన తన క జగన్మోహన్ రెడ్డి దేనన్నారు.పట్టణం లో అన్ని వార్డుల్లో అభివృద్ధి సాధించాలంటే ఒక వైఎస్ఆర్ సీపీతోనే సాధ్యమని, ఇచ్చిన మాట కట్టుబడి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. అలాగే మైనార్టీల అభ్యున్నతి కోసం మైనార్టీ మహిళ అభ్యర్థి షాజియాకు చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది అన్నారు. వైయస్సార్సీపీతోనే బడుగు బలహీన మైనార్టీ అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలు ఎన్నికలలో రెండు ఓట్లు ఎస్ ఆర్ సి పి కి వేసి గెలిపించి ఆశీర్వదించాలని విన్నవించారు. కార్యక్రమంలో ఆయా వార్డుల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తంగేడుకుంట ఎంపీటీసీ వైసిపి అభ్యర్థి ప్రచార హోరు



ఓబులదేవరచెరువు (అక్టోబర్28)సీమవార్త: ఓడి చెరువు మండలం తంగేడుకుంట ఎంపీటీసీ అభ్యర్థి శైలజ.... లింగాలపల్లి,బలిజపల్లి, తంగేడుకుంట తదితర గ్రామాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రచార హోరెత్తించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారతి సిమెంట్ రఫీ,శెట్టి వారి రమేష్,అస్లాంభాష, తంగేడుకుంట మధుతో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ప్రస్తుత టిడిపి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలంటూ ప్రజలకు మోసం చేసిందన్నారు. భవిష్యత్తులో ప్రజలకు సంక్షేమం పథకాలు సక్రమంగా అందాలన్నా మరోసారి జగనన్న పాలన రావాలన్నారు. ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేసిన ఎంపిటిసి,జడ్పిటిసి అభ్యర్థులను చిత్తుగా ఓడాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగన్మోహన్ రెడ్డిని బలపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో వందలాదిమంది వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

12వ వార్డులో టీడీపీ హవా.. లక్ష్మీదేవికి పూల వర్షంతో స్వాగతం

టీడీపీకి బ్రహ్మరథం పడుతున్న స్థానికులు



తాడిపత్రి, అక్టోబర్ 28, సీమ వార్త: తాడిపత్రి పురపాలిక 12వ వార్డులో తెలుగుదేశం పార్టీ హవా కొనసాగుతోంది. టీడీపీ అభ్యర్థి మంగపట్నం లక్ష్మీదేవి తన భర్త మంగపట్నం లక్ష్మీనారాయణ తో కలిసి నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. స్థానికులు పూల వర్షం కురిపించి ఆమెకు బ్రహ్మరథం పట్టారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి తన గత అనుభవాన్ని, భవిష్యత్తులో చేయబోయే అభివృద్ధి పనులను లక్ష్మీదేవి వివరిస్తున్నారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి హారతులతో స్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో కౌన్సిలర్ గా పనిచేసిన అనుభవంతో వార్డు సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, గెలిచిన వెంటనే వార్డ్ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. సైకిల్ గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.మె వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల అధికారులకు సిబ్బందికి శిక్షణ తరగతులు.. ఎంపీడీవో వెంకటేశు



ధర్మవరం రూరల్ అక్టోబర్ 28 సీమవార్త : నవంబర్లో జరిగే జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలకు కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల విధులలో హాజరయ్యే ఉద్యోగులకు ఒకరోజు శిక్షణా తరగతులను ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో వెంకటేశు, పరిపాలన అధికారి నబి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులకు జిల్లా ఎన్నికల అధికారులు నియమించిన రిటైర్డ్ హెడ్మాస్టర్ నాగప్ప, వేణుగోపాల్ లతో ఎన్నికల విధివిధానాలు, వాటి వల్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరిగిందని తెలిపారు. పిఓలకు, ఏపీఓలకు ఈ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అంతేకాకుండా ఈ శిక్షణా తరగతులకు ఎన్నికల విధులలో ఉన్న 250 మందికి పూర్తి అవగాహన కల్పించామని తెలిపారు. ఎన్నికల్లో ప్రాథమికంగా చేయవలసిన విధులు వాటి వివరాలను తెలియజేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా బ్యాలెట్ పేపర్ పై కూడా డెమో ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రయోగాత్మకంగా బ్యాలెట్ బాక్స్ ఎలా ఓపెన్ చేయాలి? ఎలా క్లోజ్ చేయాలి? ఎలా చీజ్ చేయాలి? అన్న వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 250 మంది ఎన్నికల విధులలో గల ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన రెండు రోజుల పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమం.

మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య.



ధర్మవరం అక్టోబర్ 28 సీమ వార్త: ధర్మవరం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో ప్రభుత్వ ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అక్టోబర్ 27, 28 ఈ రెండు రోజులపాటు పోస్టర్ బ్యాలెట్ కార్యక్రమం ప్రశాంతంగా సజావుగా నిర్వహించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యమును ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కల్పించడం జరిగిందని, ఇందులో భాగంగా మొదటిరోజు 288 మంది, రెండవ రోజు 35 మంది మొత్తము 323 మంది తమ ఓటు హక్కును ఉపయోగించుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమాన్ని విజయవంతంగా, సహకారం అందించిన ఉద్యోగులకు, విధి నిర్వహణ అధికారులకు వారు కృతజ్ఞతలను తెలియజేశారు.

దర్గా వన్నూరులో వైఎస్సార్సీపీ ఎంపీటీసీ అభ్యర్థి ముత్యాలప్ప ఇంటింటి ప్రచారం

ఓటర్లను కలుసుకుని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థన



బొమ్మనహాల్, అక్టోబర్ 28 (సీమవార్త): బొమ్మనహాల్ మండలంలోని దర్గా వన్నూరు-2 ఎంపీటీసీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పి. ముత్యాలప్ప గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని వీధుల్లో పర్యటిస్తూ ఓటర్లను కలుసుకున్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు.ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలకు తన అభ్యర్థిత్వాన్ని పరిచయం చేసుకుంటూ, తనను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అధికారం లేకున్నా సేవ ఆగదు.. గెలిపిస్తే మరింత సేవ చేస్తా: ఫయాజ్ బాషా

టిడ్కో ఇళ్లకు మౌలిక వసతులు, మహిళలకు ఆర్థిక చేయూత

హాట్ టాపిక్ గా మారిన ఫయాజ్ బాషా ఎన్నికల హామీలు

తాడిపత్రి, అక్టోబర్ 28 సీమ వార్త: అధికారం ఉన్నా లేకున్నా ప్రజాసేవ ఆగదని, ప్రజలు అవకాశం ఇస్తే మరింత విస్తృతంగా సేవ చేస్తానని వైసీపీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి హీరాపురం ఫయాజ్ బాషా అన్నారు.తాడిపత్రిలో ఫయాజ్ బాషా నివాసంలో బుధవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ భాష తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫయాజ్ ట్రస్ట్ ద్వారా ఇప్పటికే కోట్ల రూపాయల విలువ చేసే భూములను పేదలకు పంపిణీ చేయడంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. తాడిపత్రి పట్టణ అభివృద్ధికి అవసరమైతే తన సొంత నిధులు సైతం వెచ్చిస్తానని ప్రకటించారు. తన ప్రధాన హామీలు ఇవే.. టిడ్కో గృహాలు, జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు, భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారం, డ్వాక్రా మహిళలకు లక్ష వరకు వడ్డీ లేని రుణాలు, ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ, యువతకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాల ఏర్పాటు. ఫయాజ్ బాషా ప్రకటించిన హామీలు ప్రస్తుతం పట్టణంలో హాట్ టాపిక్ గా మారాయి. కేవలం ఎన్నికల హామీలకే పరిమితం కాకుండా సొంత నిధులతో అభివృద్ధి చేస్తాననడం పట్ల ప్రజల్లో, ముఖ్యంగా మహిళల్లో, యువతలో సానుకూల స్పందన లభిస్తోంది. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఫయాజ్ బాషా ప్రజలను కోరారు.

దర్గా వన్నూరులో వైఎస్సార్సీపీ ఎంపీటీసీ అభ్యర్థి ముత్యాలప్ప ఇంటింటి ప్రచారం

ఓటర్లను కలుసుకుని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థన



బొమ్మనహాల్, అక్టోబర్ 28 (సీమవార్త): బొమ్మనహాల్ మండలంలోని దర్గా వన్నూరు-2 ఎంపీటీసీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పి. ముత్యాలప్ప గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని వీధుల్లో పర్యటిస్తూ ఓటర్లను కలుసుకున్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు.ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలకు తన అభ్యర్థిత్వాన్ని పరిచయం చేసుకుంటూ, తనను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కూటమి జెడ్పీటీసీ అభ్యర్థిగా అలివేలు శ్రీనివాసులు

నేమకల్లు ఆంజనేయస్వామి ఆలయంలో పూజల అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం





బొమ్మనహాల్ మండలం, అక్టోబర్ 28 (సీమవార్త): బొమ్మనహాల్ మండలంలోని నేమకల్లు గ్రామంలో కూటమి జెడ్పీటీసీ అభ్యర్థిగా జనసేన పార్టీకి చెందిన అలివేలు శ్రీనివాసులు పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ముందుగా గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రానున్న జెడ్పీటీసీ ఎన్నికల్లో అనుసరించాల్సిన ప్రచార వ్యూహంపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే విధంగా ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలని చర్చించినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రజలను కలుసుకుంటూ, ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించడంతో పాటు ఎన్నికల ప్రచారాన్ని సమన్వయంతో నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించడంపై దృష్టి సారించారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సమావేశంలో చర్చించారు. గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ, ప్రజలతో మమేకమై ప్రచారాన్ని కొనసాగించే అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల కన్వీనర్ శివ, సికిందర్, ఆనంద్, శివారెడ్డి, హనుమంతు రెడ్డి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై పోలింగ్ అధికారులకు శిక్షణ.....



గాండ్లపెంట అక్టోబర్ 28 సీమవార్త.... ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్ఐ సుమతి, ఎంపీడీవో రామకృష్ణ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ అధికారులు, పంచాయతీ అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ విధులు, ఎన్నికల నిబంధనలు, పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఆర్వో సునీత తెలిపారు. తాగునీరు, మరుగుదొడ్లు, తగిన వెలుతురు, ఓటర్లు క్రమబద్ధంగా క్యూలో వెళ్లేందుకు అవసరమైన మార్గాలను ముందుగానే ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ సుమతి హెచ్చరించారు. పోలింగ్ సమయంలో గొడవలకు దిగడం, ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ బాబురావు, పంచాయతీ కార్యదర్శులు, పోలింగ్ అధికారులు, ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

ప్రచారం లో దూసుకుపోతున్న వైసీపీ జడ్పీటీసీ సువర్ణ చల్లా సూర్యప్రకాష్

రైతు కుటుంబం నుండి వచ్చిన సాధారణ యువకుడు

పెనుకొండ లో వైసీపీ జెండా ఎగరవేస్తాం : చల్లా సువర్ణ సూర్యప్రకాష్ రెడ్డి





పెనుకొండ అక్టోబర్ 28 సీమ వార్త.త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగర వేస్తాం అన్నారు పెనుకొండ మండల వైసిపి జెడ్పిటిసి అభ్యర్థి సళ్ళా సువర్ణ సూర్య ప్రకాశ్ రెడ్డి, బుధవారం పెనుకొండ మండలం అమ్మవారుపల్లి లో వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి కుంటేమద్ది రాములమ్మ, జడ్పీటీసీ అభ్యర్థి సళ్ళా సువర్ణ సూర్యప్రకాష్ రెడ్డి ముమ్మర ప్రచారం చేపట్టారు, మాజీ మంత్రి ఉషశ్రీ అడుగుజాడల్లో నడుస్తూ ఓ సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన నాకు మాజీ సీఎం జగన్ ఆశీస్సులు తో జడ్పీటీసీ సీట్ ఇచ్చారని, ఈ ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగర వేస్తాం అన్నారు సూర్యప్రకాష్ రెడ్డి, ఈ ప్రచారం లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

పట్టణ అభివృద్ధిని చూసి ఓటు వేయండి.

వైసిపి ప్రభుత్వశే చేసిన అభివృద్ధి ధర్మవరానికి వరం.

35వ వార్డ్ వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి కోటిరెడ్డి బాలిరెడ్డి.



ధర్మవరం అక్టోబర్ 28 సీమ వార్త; ధర్మవరం పట్టణంలోని 35వ వార్డు సమస్యలను పరిష్కరించేలా తాను కృషి చేస్తానని, వార్డు అభివృద్ధికి మీ ఓటు ఎంతో అవసరమని, గతంలో పట్టణంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఆ వార్డు వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి కోటిరెడ్డి బాలిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా 35 వ వార్డులో వారు ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులోని ప్రతి ఇంటిలోనూ ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రజలతో మమేకమయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ, వైసిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఈ వార్డు ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మరొకసారి వైఎస్ఆర్సిపి పార్టీకి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపెడతానని, వార్డులో నెలకొన్న సమస్యలపై పాటుపడుతానని వారు స్పష్టం చేశారు. కావున ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి నాకు మరోసారి సేవ కల్పించేందుకు అవకాశం ఇమ్మని వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా వైయస్సార్ పార్టీ నాయకుడు కాచర్ల ఆంజనేయులును కూడా అత్యధిక ఓట్లతో గెలిపించాలని వారు కోరారు. వార్డు ప్రజలు మీ ఇంటి బిడ్డగా నన్ను భావించి దీవించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి పార్టీ నాయకులు పాల్గొన్నారు

మాట ఇచ్చాం.. డెవలప్మెంట్ డబుల్ చేశాను..!!

పెనుకొండ: అక్టోబర్ 28 సీమ వార్త.

ఎన్నికల సమయంలో మాట ఇచ్చాం.. రూ.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం.. మీ గ్రామానికి అభివృద్ధి చేసి మీ ముందుకు వచ్చానని రాష్ట్ర మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ మున్సిపాలిటీలోని 1వ వార్డు ఇస్లాపురంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ అభ్యర్థి త్రివేంద్ర నాయుడు, 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి హనుమంతు యాదవ్‌లను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తమ లక్ష్యమన్నారు. ఎన్నికల ప్రచారంలో గ్రామానికి సీసీ రోడ్డు నిర్మిస్తామని మాట ఇచ్చి, రూ.50 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజల ముందుకు వచ్చామని తెలిపారు. అలాగే అర్హులైన వారందరికీ ఇంటి పొజిషన్ పత్రాలు అందజేశామని, తన సొంత నిధులతో తోపుడు బండ్లను కూడా అందించి చిరు వ్యాపారులకు అండగా నిలిచామని పేర్కొన్నారు.
ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్న వైసీపీ నాయకులు గ్రామంలో ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారని, అభివృద్ధి పనులే తమకు కొలమానమని అన్నారు.ఓటమి భయంతో వైసీపీ నాయకులు ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని మంత్రి విమర్శించారు. రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు బెంగళూరు నుంచి తాడేపల్లికి వచ్చి ప్రెస్‌మీట్లు పెట్టి జగన్ తిరిగి వెళ్లిపోతున్నారని ఎద్దేవా చేశారు.కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి వైసీపీ నాయకులు, టీడీపీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ శ్రీరాములు యాదవ్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

పరిషత్ లు క్లీన్ షిప్ చేస్తాం..!!



రాప్తాడు అక్టోబర్ 28 సీమ వార్త.

రాప్తాడు నియోజకవర్గంలో 6జడ్పీటీసీలు, అన్ని ఎంపీటీసీ స్థానాలను క్లీవసం చేసుకుంటామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రం నుంచి ఆమె స్థానిక ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. స్థానిక నీలకంఠేశ్వర స్వామి, పార్వతి అమ్మవారు, షిరిడి సాయి నాథుని ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభ్యర్థులతో కలిసి ప్రచారం మొదలు పెట్టారు. రాప్తాడు మండల జడ్పీటీసీ అభ్యర్థి గుండ్లమడుగు జయలక్ష్మి, రాప్తాడు ఎంపీటీసీ అభ్యర్థి తలారి శివయ్యలను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరించారు. సాయంత్రం అనంతపురం రూరల్ మండలం పరిధిలోని చియ్యేడు, పూలకుంట, ఇటుకలపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. అనంతపురం రూరల్ మండల జడ్పీటీసీ అభ్యర్థి మాధవి, చియ్యేడు ఎంపీటీసీ అభ్యర్థి రాజప్పగారి నల్లమ్మ, పూలకుంట ఎంపీటీసీ అభ్యర్థి ఎం.గోవింద్, ఇటుకలపల్లి ఎంపీటీసీ అభ్యర్థి శశికళ గార్లను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామాల్లో మహిళలు, ప్రజలు ఎమ్మెల్యే సునీతకు ఘనస్వాగతం పలికారు. ఈ ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో 24ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయని.. ఇది మా విజయానికి తొలి అడుగు అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాప్తాడులో రూ. 5 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించామన్నారు. పండమేరు వంకపై బ్రిడ్జి, పార్కు, ప్రసన్నాయపల్లి నుంచి రాప్తాడు బ్రిడ్జి నిర్మిస్తున్నామన్నారు. ఇటీవల దెబ్బతిన్న రోడ్డుకు కోటి రూపాయలు మంజూరు చేసి పనులు చేస్తున్నామని వివరించారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలను అందించామని, అందుకే ప్రజలు తాము వెళ్లిన ప్రతిచోటా బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. చెప్పాం – చేస్తున్నాం అంటూ చియ్యేడు, పూలకుంట ఇటుకలపల్లి గ్రామాలలో కూడా చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. పూలకుంట గ్రామంలో ఆర్టీసీ బస్సులోకి వెళ్లి ప్రయాణిస్తున్న ప్రయాణికులను కూటమి అభ్యర్థులకు ఓటువేసి గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలోని 6జడ్పీటీసీ స్థానాల్లో 5 స్థానాలను మహిళలకే కేటాయించామని, అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు, మహిళలకు 50 శాతం వరకు స్థానాలు ఇచ్చి సామాజిక న్యాయం పాటించామన్నారు. కచ్చితంగా ప్రజలంతా టీడీపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు..

సేవాలాల్ మహారాజ్ మందిర నిర్వహణకు అడ్డంకులు తొలగించాలి

ఎస్టీ కమిషనర్ జె. హుస్సేన్ నాయక్ ను కులచారి

దినేష్ కుమార్ కు వీరి యొక్క సమస్యలు వివరించి చెప్పడమైనది.

ఇందల్వాయి: ఇందల్వాయి మండల ఉపాధ్యక్షులు లౌడియా అనిల్ నాయక్ ఎస్టీ కమిషనర్ జె. హుస్సేన్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మండలంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా లౌడియా అనిల్ నాయక్ మాట్లాడుతూ.. ఇందల్వాయి మండల పరిధిలో 17 తండాలు ఉండగా, సుమారు 25 వేల నుంచి 30 వేల వరకు గిరిజన జనాభా ఉందని తెలిపారు. గిరిజనుల ఆరాధ్య దైవాలైన జగదాంబ దేవి, సంత్ సేవాలాల్ మహారాజ్ మందిర నిర్వహణకు కొందరు అడ్డంకులు సృష్టిస్తున్నారని, తమ ఆరాధ్య దైవాలను పూజించుకునే విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని కమిషనర్‌కు వివరించారు.గిరిజనుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ఆటంకం కలిగించకుండా, జగదాంబ దేవి, సేవాలాల్ మహారాజ్ మందిర నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యను ఎస్టీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి గిరిజనులకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల నాయకులు, గిరిజన పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను కమిషనర్‌కు వివరించారు.

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వరి సాగుకు దూరంగా ఉండాలి

ఇందల్వాయి : ఇందల్వాయి మండలంలోని రంజిత్ నాయక్ తండా, త్రియంబక్‌పేట్ గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం, భూగర్భ జలాల తగ్గుదలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల జొన్న, మినుము, పెసర, కుసుమ, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మారుతి, రైతులు పాల్గొన్నారు.

సైకిల్ గెలుపు కై నేతన్నల మధ్య శీను ప్రచారం.

... చౌడేశ్వరి కాలనీలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎంపీటీసీ అభ్యర్థి దేవంగం శ్రీనివాసులు.

.... పాల్గొన్న హోస్టల్లో స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి.



గోరంట్ల అక్టోబర్ 28 సీమ వార్త స్థానిక మండల పరిషత్ ఎంపీటీసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గోరంట్ల పట్టణంలోని రెండవ ఎంపిటిసి పరిధిలో గల నేత కార్మికులు నివాసముండే చౌడేశ్వరి కాలనీ నుంచి ఆ ప్రాంత స్థానిక తెలుగుదేశం పార్టీ ఎంపిటిసి అభ్యర్థి దేవంగం శ్రీనివాసులు టిడిపి నాయకులతో కలసి టిడిపి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చౌడేశ్వరి కాలనీలోని వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటా కూటమి ప్రభుత్వ కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం బలపరుస్తున్న టిడిపి అభ్యర్థి గెలుపుతోనే ఒకవైపు సంక్షేమం మరో మరోవైపు అభివృద్ధి పరుగులు పెడతాయని ప్రజలం కోరారు.ఈ కార్యక్రమంలో గిరిధర్ గౌడ్, వట్టే సుధాకర్, జయరాం, అజంతుల్లా, బొబ్బిలి రాము, మామిడికాయల హరి, మునిస్వామి, కురుబ మల్లికార్జున, నాగమణి, గడ్డం ప్రభాకర తదితరులు పాల్గొన్నారు.

అలివేలమ్మ గెలుపు కై ఇంటింటి ప్రచారం.

... గోరంట్ల 3 వ ఎంపీటీసీ పరిధిలో అంగడి ఈశ్వర ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం.

.... పాల్గొన్న హస్తకళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్.





గోరంట్ల అక్టోబర్ 28 సీమ వార్త స్థానిక సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గోరంట్ల పట్టణంలోని మూడవ ఎంపీటీసీ పరిధిలో కూటమి బలపరిచిన టిడిపి అభ్యర్థి జాల అలివేలమ్మ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతోంది. ఇందులో భాగంగా బుధవారం మూడవ ఎంపీటీసీ పరిధిలోని శివాలయం కాలనీ, రామ శంకరయ్య కాలనీ ప్రాంతాల్లో ఎంపిటిసి అభ్యర్థి భర్త, సీనియర్ టిడిపి నాయకులు అంగడి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకులు డీలర్ రమేష్, మల్లేష్, వాటర్ ప్లాంట్ ఖలీమ్,దాదు తదితరులు ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కూటమి అభ్యర్థుల గెలుపుతోనే ప్రతి కుటుంబం సంతోషంగా ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అందుతాయని పేర్కొన్నారు. అలివేలమ్మ గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన ప్రాంతాల్లో స్థానిక ప్రజలు వీరికి బ్రహ్మరథం పట్టారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

కారావులపల్లి లో కృష్ణవేణి... ఇంటింటి ప్రచారం.

.... కరావులపల్లి, కరావులపల్లి తాండ గ్రామాల్లో మొదటిరోజు ప్రచారం.

... ప్రచారంలో పాల్గొన్న.. ముసలి రెడ్డి, మాజీ జెడ్పిటిసి జయరాం నాయక్.





గోరంట్ల అక్టోబర్ 28 సీమ వార్త స్థానిక మండల పరిషత్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గోరంట్ల పట్టణంలోని మూడవ ఎంపీటీసీ పరిధిలో కూటమి బలపరిచిన టిడిపి అభ్యర్థి జాల అలివేలమ్మ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతోంది. ఇందులో భాగంగా బుధవారం మూడవ ఎంపీటీసీ పరిధిలోని శివాలయం కాలనీ, రామ శంకరయ్య కాలనీ ప్రాంతాల్లో ఎంపిటిసి అభ్యర్థి భర్త, సీనియర్ టిడిపి నాయకులు అంగడి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకులు డీలర్ రమేష్, మల్లేష్, వాటర్ ప్లాంట్ ఖలీమ్,దాదు తదితరులు ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కూటమి అభ్యర్థుల గెలుపుతోనే ప్రతి కుటుంబం సంతోషంగా ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అందుతాయని పేర్కొన్నారు. అలివేలమ్మ గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన ప్రాంతాల్లో స్థానిక ప్రజలు వీరికి బ్రహ్మరథం పట్టారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

క్రైమ్ వద్దు.. ఫ్యామిలీ ముద్దు..

.....పిల్లలు భవిష్యత్తులో కాపాడుకోండి.

.....గొడవలు చేసుకుని కేసులు పెట్టించుకోదండి.

.....చెన్నేకొత్తపల్లి లో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్.



చెన్నె కొత్తపల్లి అక్టోబర్ 28 సీమ వార్త.చెన్నె కొత్తపల్లి మండలంలోని. ఓటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన. సత్య సాయి జిల్లా ఎస్పీ. సతీష్ కుమార్. జడ్పిటిసి ఎంపిటిసి. ఐదో తేదీ జరిగే ఎన్నికలకు. గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామని. జిల్లా ఎస్పీ తెలిపారు.. పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ . తెలుగుదేశం తరపున చెన్నె కొత్తపల్లి 1 ఎంపీటీసీ అభ్యర్థి మాడెం సూర్యనారాయణ రెడ్డి. వైసీపీ అభ్యర్థి ఎస్టిడి శ్రీనివాస్ రెడ్డి. బరిలో ఉండడం. ప్రజలు గొడవలకు వెళ్లకుండా. ఓటు హక్కును సద్విని చేసుకోవాలా అన్నారు. అయితే తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను వైసీపీ పార్టీ అభ్యర్థులను. లక్ష్మీ నరసింహ స్వామి వద్దకు. పిలిపించి. గొడవలు వెళ్లకుండా. ప్రచారం చేసుకోండి. కానీ మీరు మీ పిల్లలు భవిష్యత్తులో. దృష్టిలో పెట్టుకొని. కేసులు కు వెళ్లకుండా. ఎస్పీ సూచించారు.. ఇవి ఎన్నికలు ఐదు సంవత్సరాలకు ఒకసారి వస్తుంటాయి పోతుంటాయి. మనము మన పిల్లలు మన కుటుంబాలు బాగుండాలని ఎస్పి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాలలో ఇలాంటి గొడవలు లేకుండా ప్రచారాలు చేసుకోవాలని మంచిది అన్నారు. కానీ 8 ఎంపీటీసీ స్థానాలు ఎన్నికలు జరుగుతుండగా. ఆయా గ్రామాల ఎంపీటీసీ అభ్యర్థులు. ఓపికతో ప్రచారం చేసుకుని. గొడవలకు వెళ్లకుండా.. ఉండాలన్నారు. కేసులు కడితే మీ పిల్లల భవిష్యత్తు ఇబ్బంది కదా ఇబ్బంది కలుగుతుందన్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డిఎస్పి జగన్నాథరాజు. మహమ్మద్ అలీ. ఎస్సై సత్యనారాయణ. హెడ్ కానిస్టేబుల్. కానిస్టేబుల్స్. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు. వైసిపి పార్టీ అభ్యర్థులు. పాల్గొన్నారు.

12వ వార్డులో టీడీపీ హవా.. లక్ష్మీదేవికి పూల వర్షంతో స్వాగతం

టీడీపీకి బ్రహ్మరథం పడుతున్న స్థానికులు



తాడిపత్రి, అక్టోబర్ 28, సీమ వార్త: తాడిపత్రి పురపాలిక 12వ వార్డులో తెలుగుదేశం పార్టీ హవా కొనసాగుతోంది. టీడీపీ అభ్యర్థి మంగపట్నం లక్ష్మీదేవి తన భర్త మంగపట్నం లక్ష్మీనారాయణ తో కలిసి నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. స్థానికులు పూల వర్షం కురిపించి ఆమెకు బ్రహ్మరథం పట్టారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి తన గత అనుభవాన్ని, భవిష్యత్తులో చేయబోయే అభివృద్ధి పనులను లక్ష్మీదేవి వివరిస్తున్నారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి హారతులతో స్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో కౌన్సిలర్ గా పనిచేసిన అనుభవంతో వార్డు సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, గెలిచిన వెంటనే వార్డ్ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. సైకిల్ గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

తిప్పేపల్లి ఎంపీటీసీ అభ్యర్థి జిలా జిర్ల శ్రీనివాస రెడ్డి



ఓబులదేవరచెరువు, (అక్టోబర్28)సీమ వార్త:ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తిప్పేపల్లి ఎంపీటీసీ అభ్యర్థి జిలా జర్ల శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని ఉంట్లవారిపల్లి, జెరికుంటపల్లి, తిప్పేపల్లి తదితర గ్రామాల్లో ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు గ్రామాల్లో అభివృద్ధి పనులు ముందుకు సాగాలంటే తెలుగుదేశం పార్టీకి ప్రజల మద్దతు అవసరమన్నారు. గ్రామాల సమస్యలను పరిష్కరించేందుకు, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.తెలుగుదేశం పార్టీ తరఫున తిప్పేపల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చానని,తనను ఆదరించి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొని అభ్యర్థికి మద్దతుగా ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిశారు. గ్రామాల్లో ప్రజలను నేరుగా కలిసి మద్దతు కోరుతూ ప్రచారాన్ని కొనసాగించారు.ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనంలో దూసుకుపోతున్న....మైనార్టీ మహిళ.

.... పట్టణంలోని 5 వ ఎంపీటీసీ పరిధిలో సైకిల్ గెలుపే లక్ష్యంగా ప్రచారం.

..... టిడిపి నేత జిలాన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం.



గోరంట్ల అక్టోబర్ 28 సీమ వార్త. గోరంట్ల పట్టణంలోని 5 వ ఎంపిటిసి పరిధిలోని పలు ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి షేక్ షాహీద తన ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎంపీటీసీ అభ్యర్థి భర్త టిడిపి నేత జిలాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ ఆజంతుల్లా, మాజీ ఉపసర్పంచ్ సుబ్బరాయుడు, మాజీ డీలర్ దేవుడు, అమానుల్లా, ఉస్మాన్, ఫయాజ్,టైలర్ షామీర్ తదితరులు నేతృతంలో ఇల్లు ఇల్లు తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తూ తమ ప్రచారాన్ని పరుగులు పెట్టించారు. ఈ సందర్భంగా ఆ ఎంపీటీసీ పరిధిలోని మార్కెట్ వీధి, పులేరు రోడ్డు, పోలీస్ స్టేషన్ వెనుక ప్రాంతల్లో బొమ్మల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజలు టిడిపి అభ్యర్థి కి ఘన స్వాగతం పలుకుతూ ఆదరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పరిషత్ పీఠమే లక్ష్యంగా... "జీనం" వెంట జనం.

...ఎంపిపి కి బలపరిచిన అభ్యర్థి జీనం నరేష్ వెంట కూటమి టీం

.... వెంకటరమణపల్లి ఎంపీటీసీ పరిధిలో ఊరు వాడ ఉత్సాహంగా ప్రచారం.



గోరంట్ల అక్టోబర్ 28 సీమ వార్త కూటమి తరపున గోరంట్ల మండల ఎంపీపీ అభ్యర్థిగా బలపరిచిన తెలుగుదేశం పార్టీ వెంకటమ్మ పల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచిన జీనం నరేష్ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కూటమి నాయకులు పల్లె ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతూ ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు ఎన్నికల ప్రచారం పులేరు పంచాయతీ లోని కొత్త బయనపల్లి, వెంకటరమణ పల్లి పంచాయతీ పెరుమాళ్ళపల్లి గ్రామాల నుంచి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థి జీనం నరేష్ కు మద్దతుగా హస్త కళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, మఠం శ్రీనివాసులు, లక్ష్మీ నరసప్ప యాదవ్, బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, కొత్తపల్లి నరసింహులు, స్థానిక నాయకులు శంకరప్ప, చంద్రారెడ్డి, డిష్ శ్రీనివాసులు, జనార్దన్ రెడ్డి, జైపాల్, బీసీ సెల్ మండల అధ్యక్షులు వెంకటరమణ యాదవ్, మ రెడ్డి పల్లి నరసింహులు, తదితరులు ప్రచారంలో పాలు పంచు కున్నారు. ఈ నేపథ్యంలో ఇంటింటా కరపత్రాలు పంచుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపడుతున్న సంక్షేమ పథకాలపై వివరిస్తూ కూటమి గెలుపే ప్రజల గెలుపుని అభివృద్ధికి బాట అని ప్రజలు చైతన్యం పెంపొందించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులకు గ్రామాల్లో అడుగడుగునా స్థానిక ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలుకుతూ ఆదరించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ నాయుడు, శెట్టి చిన్నంపల్లి రంగప్ప, రంగారెడ్డి, గంగాద్రి, తదితరులు పాల్గొన్నారు.